Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 97 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 11-4-2025 పేజీలు :12 వెల : 2/-

## మూడు రోజులు తెలంగాణకు భారీ వర్ష సూచన



హైదరాబాద్: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం శుక్రవారం బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం అదే ప్రాంతంలో సగటు సముద్రమట్టం నుంచి 1.5 కి.మీ. ఎత్తులో కొనసాగుతోందని తెలిపింది. రాష్ట్రంలో మూడు రోజులు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగా కొనసాగే అవకాశం ఉందని వివరించారు. తెలంగాణకు ఆనుకుని ద్రోణి ఏర్పడిందని, ఉపరితల అవర్తనం కారణంగా రాష్ట్రంలో తేమ గాలులు

మిగతా 2లో

## ఎన్ఆర్ఎస్సీతో హైడ్రా ఒప్పందం..



### ఇక భూ వివరాలు ఎంతో సులభం !

హైదరాబాద్: ఓఆర్ ఆర్ పరిధిలో భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురాడానికి హైడ్రా కసరత్తు ప్రారంభించింది. చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి సరైన హద్దులతో సమాచారాన్ని సేకరిస్తోంది. ఈ క్రమంలో ఎన్ఆర్ఎస్సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్)తో హైడ్రా శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, ఎన్ఆర్ఎస్సీ

మిగతా 2లో



## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

- రేవంత్ రెడ్డి
- జాతీయ రహదారులు, ఆర్ఆర్ఆర్ పురోగతిపై సీఎం సమీక్ష
- మూసీ పునరుజ్జీవనంపై సమీక్ష

హైదరాబాద్ : ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని

మిగతా 2లో

## ఇది బిసి పార్టీ.. వారి అభివృద్ధికి మరిన్ని నిధులిస్తాం

### - చంద్రబాబు




ఏలూరు: ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతిలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి సివిల్స్‌కు శిక్షణ ఇస్తామని మాటిచ్చారు. ప్రతీ ఏడాది రూ.1000 కోట్లతో ఆదరణ పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.ఏలూరు జిల్లాలోని అగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో నేడు చంద్రబాబు పర్యటించారు. ముందుగా ఆయన సామాజిక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు గోవిందరావు పూలే జయంతి వేడుకలలో పాల్గొన్నారు.. పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.. పి 4 లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు.. ఆక్కడ ఉన్న లబ్ధిదారులతో మాట్లాడారు.. అక్కడే ఉన్న ట్రాక్టర్ చంద్రబాబు స్వయంగా నడిపారు. అనంతరం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ, సామాజిక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు గోవిందరావు పూలే జయంతి చేసుకోవడం ఒక చరిత్ర అని అభివర్ణించారు. ఆయన జయంతిని వాడవాడలా చేస్తున్నామంటే, ఆయన స్ఫూర్తి ఎంతో తెలుస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల కోసం జ్యోతిరావు పూలే పోరాడారని ఉద్ఘాటించారు. మన రాష్ట్రంలో మహిళల చదువు

మిగతా 2లో



## దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పథకం : మంత్రి సీతక్క

హైదరాబాద్: దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, గుంజేడు గ్రామంలో శుక్రవారం రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్, పద్మ ఇంట్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అటవీ శాఖాధికారి బత్తుల విశాల్ తదితర అధికారుతో కలిసి మంత్రి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని అన్నారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఇప్ప పువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికీ ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారుచేయాలన్నారు. సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంటు, వ్యవసాయ ఆధారిత వ్యాపారాలతో పాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించారు. గుంజేడు ముసలమ్మ గ్రామైక్య సంఘానికి రూ.60.51 లక్షల వడ్డీలేని రుణాలు, రూ.25 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు పంపిణీ చేశారు. గంగారం మండలానికి రూ.15 లక్షల వడ్డీలేని

మిగతా 2లో

## 14/14 సెల్‌లో రాణా నిర్బంధం

### - 24 గంటలూ నిఘా - ప్రతి అంగుళం మేర సిసిటివి కెమెరా కన్ను - ఢిల్లీ ఎన్ఐఎ భవనంలో ఆ సెల్



న్యూఢిల్లీ: ఢిల్లీలోని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) ప్రధాన కార్యాలయంలో ఒక చిన్న, పకడ్బందీ భద్రత ఉన్న గది ఇప్పుడు కొన్ని ఏళ్లలో దేశంలనే అత్యంత ఉన్నత స్థాయి ఉగ్ర దర్యాప్తుల్లో ఒకదాని కేంద్రంగా ఉన్నది. 14/14 కొలతలతో ఉన్న, సిసిటివి నిఘా, 24 గంటలూ కాపలా ఉండే ఆ సెల్‌లోనే 2008 ముంబయి ఉగ్ర దాడుల కీలక నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా నిర్బంధంలో ఉన్నాడు. యునైటెడ్ స్టేట్స్ అప్పగించగా గురువారం ఢిల్లీ చేరుకున్న తరువాత రాణాను ఎన్ఐఎ నిర్బంధంలోకి తీసుకున్నది. రాణా రాకతో అభేద్య కోటగా మారిన సిజిఒ సముదాయంలోని ఎన్ఐఎ భవనం కింది అంతస్తులో నే ఆ సెల్ ఉన్నది. అదనపు ఢిల్లీ పోలీస్,

మిగతా 2లో

## ఓటరు దేవుళ్లకు లోకేష్ 'పట్టా'భిషేకం



- 4 వ రోజుకి చేరిన మన ఇల్లు - మన లోకేష్
- మంత్రి నారా లోకేష్.. ప్రేమ కానుక..!
- పసుపు.. కుంకుమ.. నూతన వస్త్రాలు..
- శాశ్వత ఇంటి పట్టాలు..లబ్ధిదారులకు అందజేత
- హామీలు.. యుద్ధ ప్రాతిపదికన అమలు.
- ప్రజలు 91 వేల భారీ మెజారిటీ ఇచ్చారు..
- నా గుండెల్లో పెట్టుకుంటా.. నారా లోకేష్ భావోద్వేగం..!
- ఈ నె 13న వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన రోజురోజుకీ ఇంటి పట్టాల సంఖ్య పెరుగుతోంది
- అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలను అభివృద్ధి చేస్తాం..
- అవినీతి రహిత పాలనే మా లక్ష్యం..!
- మంగళగిరిలో శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ



## హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్

### - కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు సూచన
### - 17కి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్ : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసులు అనుమతిపై జాప్యం చేస్తుడంటంతో ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ నెల 17కి వాయిదా వేసింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలంటూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 27న ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ తరపు న్యాయవాది పేర్కొన్నారు. అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని ఓరాస ప్రతివాదులుగా చేర్చింది. ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు

మిగతా 2లో

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీరాన్పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్ఎండీఏతో పాటు ఎఫ్ఎస్డీఏ ను (ఫ్యూచర్ సిటీ డెవెలప్మెంట్ అథారిటీ)ని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు.

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూ ఘాట్ వద్ద నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పైన బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని చెప్పారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్‌ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలి. సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఉండే విధంగా డిజైన్లను ఎంచుకోవాలి. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లు ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలి.

సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే' ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలి. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్‌తో కూడిన డిజైన్లు ఉండాలి. బోటింగ్‌తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హెూటల్స్ అందుబాటులో ఉండాలి. ట్యాంక్‌లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలి. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలి.

మీర్ అలం ట్యాంక్‌లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు రూపొందించాలి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీతో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించి ఆ మేరకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలి. మీర్ ఆలం బ్రిడ్జితో పాటు ఈ ఐలాండ్ జోన్‌ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలి. ఇక్కడి అభివృద్ధి ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని జూ పార్కును అప్‌గ్రేడ్ చేయాలి. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్‌గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలి. అభివృద్ధి ప్రతిపాదనలన్నీ పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా ఉండాలి%ొ% అని ముఖ్యమంత్రి సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , శ్రీనివాస రాజు , మున్సిపల్ శాఖ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జాతీయ రహదారులురానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డు సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్ - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హెూం శాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ సూచించారు.

రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు పంపించాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు %చీనూ×% అంగీకరించడం లేదని అధికారులు వివరించారు.పంట కాలం దాదాపు పూర్తవుతున్నందున ఆ వెంటనే రైతులతో మాట్లాడి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి సూచించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆర్ఆర్ఆర్ పురోగతిపై సీఎం సమీక్ష

## ఇది బిసి పార్టీ.. వారి అభివృద్ధికి

# మరిన్ని నిధులిస్తాం

**- చంద్రబాబు**

ఆవశ్యకతను గుర్తించి మహిళా యూనివర్సిటీని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఏర్పాటు చేశారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. మూఢ నమ్మకాలపై జ్యోతిరావు పూలే రాజీలేని పోరాటం, ఉద్యమాలు చేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. త్వరలో బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురాబోతున్నామని చంద్రబాబు తెలిపారు. బీసీలకు 55 కార్పొరేషన్లు పెట్టామని అన్నారు.

బీసీలకు ప్రత్యేక ప్రణాళిక తీసుకువచ్చామని చెప్పారు. అన్నివర్గాల కంటే మిన్నగా బీసీవర్గాలను ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఇవాళ(శుక్రవారం) విదేశాల్లో చదువుకోవాలనే వారికి ఒక్కొక్కరికి 15 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. టీడీపీ వచ్చేంతవరకు బలహీన వర్గాలకు న్యాయం జరగలేదని అన్నారు. వారికి న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీనేనని తెలిపారు. టీడీపీకి వెన్నెముక బలహీన వర్గాలు.. అలాంటి వారిని పూర్తిగా ఆదుకుంటామని సీఎం మాటిచ్చారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25వేలు గౌరవ వేతనం ఇస్తున్నామని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్లను 26 నుంచి 34 శాతం పెంచడానికి చర్యలు చేపట్టామని అన్నారు. బీసీల రక్షణకు చట్టం రూపొందించడానికి ఒక కమిటీని వేశామని తెలిపారు. కమిటీ నివేదిక వచ్చిన వెంటనే చట్టం తీసుకువస్తామని తెలిపారు. నూజివీడును పూర్తిగా అభివృద్ధి చేసేందుకు మంత్రి పార్థసారథికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అప్పులు చేసి అవినీతికి పాల్పడితే ఆ సమాజం మనుగడ సాగదని చెప్పారు. అన్ని చేయాలని ఉంది.. కానీ గల్లా పెట్టె ఖాళీ అయ్యిందన్నారు.

అప్పులు అడగాలంటే ఆంక్షలు పెడుతున్నారని చెప్పారు. ఈ రోజు హైదరాబాద్ చూస్తే, ఎక్కడ చేసినా తానే కనిపిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు పెట్టాను..ఒక్కొక్కటికీ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. డ్వాక్రా సంఘాలు తానే పెట్టాను..పొదుపు సంఘాలు తానే ప్రారంభించానని గుర్తుచేశారు. డ్వాక్రా సంఘాలు తన మానస పుత్రిక అని ఉద్ఘాటించారు. రేపో ఎల్లుండో తల్లికి వందనం ఇస్తున్నామని.. ఎంత మంది ఉంటే అందరికీ ఇస్తామని తెలిపారు. మన రాష్ట్రంలో సంతాన రేటు 1:1.5 రేషియాలో ఉందన్నారు. 2035 నాటికి ఇలాగే జనాభా తగ్గిపోతుందని చెప్పారు. అందుకే సంతాన రేటు రెండుకు పెరగాలని అన్నారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్‌ను తానే పూర్తి చేస్తానని మాటిచ్చారు. మే నుంచి రైతులకు రూ.20 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇస్తే, రాష్ట్రం రూ.14 వేలు ఇస్తుందని.అది మూడు విడతలగా ఇస్తామని స్పష్టం చేశారు.

**బూతులు తిట్టారు..** అసెంబ్లీలో బూతులు మాట్లాడేవారు..తనను బూతులు తిట్టారని చెప్పారు చంద్రబాబు. అది గౌరవసభ కాదు, కౌరవ సభ అని అప్పుడే చెప్పా.. సీఎంగా అడుగు పెడతానని చెప్పానని.. అలాగే అసెంబ్లీకి వచ్చానని గుర్తుచేశారు. ఆడపిల్లల క్యారెక్టర్‌ను హననం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో దారుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిను హత్య చేసి గుండెపోటు అన్నారని.. తప్పులు చేసే వారిని ఉపేక్షించబోమని వార్నింగ్ ఇచ్చారు. అనంతపురం వెళ్లి జగన్ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.ఇంతకుముందు వైసీపీ హయాంలో తనను కూడా రాష్ట్రంలో తిరగనివ్వలేదని చెప్పారు. ఇప్పుడు స్వేచ్ఛగా తిరగనిస్తుంటే, రౌడీయిజం చేస్తున్నారని మండిపడ్డారు. నేరాలు చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పీ4 విధానంతో అందరి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. డబ్బులు, సంపద అనేది అందరి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేదిగా ఉండాలని తెలిపారు. ఒకరివద్దే సంపద ఉండిపోకూడదని.. మరొకరు డబ్బులు లేకుండా, చదువు లేకుండా ఇబ్బంది పడకూడదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**హెలిప్యాడ్ వద్ద ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వాగతం**

నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో జీరో పావర్టీ-పీ4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ఘన స్వాగతం పలికారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ముఖ్యమంత్రి కి పుష్పగుచ్చం అందజేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

# ఓటరు దేవుళ్లకు లోకేష్ 'పట్టా'భిషేకం

**అమరావతి:** మంగళగిరి - రాష్ట్ర ఐటి , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ప్రేమ పూర్వక కానుకలు అందించారు. లబ్ధిదారులకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలు పెట్టి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. దీనితో లబ్ధిదారుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. గత ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి లోకేష్ అమలు చేస్తున్నారు. మంగళగిరి నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక హామీలను యుద్ధప్రాతి పదికన అమలుచేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో రత్నాల చెరువుకు చెందిన 600 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. కాగా మహానాడు ప్రాంతానికి చెందిన 430 మందికి పట్టాలు అందజేశారు. మొత్తం నాలుగవ రోజు 1030 మందికి పట్టాల పంపిణీ చేయడం విశేషం.

ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. కొన్ని నిర్ణయాలు మన జీవితాలనే మార్చేస్తాయి. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో నేనొక నిర్ణయం తీసుకున్నా. మీ సమస్యలేంటో నాకు తెలియదు. నేనేంటో మీకు తెలియదు. ఎన్నికలకు 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా పోటీచేశా. 5,300 ఓట్లతో ఓడిపోయా. మొదటి రోజు బాధ కలిగింది, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ప్రజలకు మంచి పనులు చేసి వారి మనస్సు గెలుచుకోవాలని ఆనాడే నేను నిర్ణయించుకున్నా.

**26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం**

ఒక్కసారి ఆలోచించండి. 2019 నుంచి 2024వరకు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని తీసుకురావడం జరిగింది. తాడేపల్లిలో, మంగళగిరిలో, దుగ్గిరాలలో క్లినిక్ ఏర్పాటుచేసి నేటికీ కొనసాగిస్తున్నాం. ఈ రోజుకీ సొంత నిధులతో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నాం. కుటుంబంలో పెళ్లి జరిగితే పెళ్లి కానుక ఇస్తున్నాం. మహిళలు సొంత కాళ్లపై నిలబడేలా ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వడంతో పాటు శిక్షణ కూడా అందించాం. వారికి ఉపాధి కూడా కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం నీరు సక్రమంగా అందించలేకపోతే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాం. యువత క్రికెట్ ఆడేందుకు మంగళగిరి ప్రీమియర్ లీగ్ ఏర్పాటుచేశాం. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ సిలిండర్లతో పాటు మందులు అందించాం. అమెరికా డాక్టర్ల ద్వార టెలిమెడిసిన్ అందజేశాం. ఈ విధంగా దాదాపు 26 సంక్షేమ కార్యక్రమాలు మంగళగిరి ప్రజల కోసం చేపట్టడం జరిగిందన్నారు.

**భారీ మెజారిటీ ఇచ్చారు.. లోకేష్ భావోద్వేగం..!**

మంగళగిరి నియోజకవర్గ ప్రజలు నాకు 91 వేల భారీ మెజారిటీ అందించారు ప్రజల్ని నా గుండెల్లో పెట్టుకుంటా అంటూ మంత్రి నారా లోకేష్ ఒకింత బాగోద్వేగానికి గురయ్యారు. 2024 ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేయాలని చాలా మంది చెప్పారు. ఐదేళ్లు కష్టపడ్డా, మంగళగిరి ప్రజల మనస్సు గెలుచు కున్నానని ఆనాడు చెప్పా. ఒకే స్థానం నుంచి పోటీ చేస్తా.. అది మంగళగిరి నుంచే పోటీచేస్తానని చెప్పా. ప్రచారంలో మీ వద్దకు వచ్చాను. ఏ మెజార్టీతో అయితే ఓడిపోయానో దాని పక్కన సున్నాపెట్టి 53వేల ఓట్లతో గెలిపించాలని కోరా. మీరు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని చెప్పా. సర్వేల్లో కుప్పం కంటే ఒక్క శాతం వెనుకబడి ఉన్నాం. మీరు చూపించిన అభిమానం, ప్రేమ చూసి ఒక్క ఓటు అన్నా ఎక్కువ వస్తుందని బాబు తో ఛాలెంజ్ చేశా. మంగళగిరి ప్రజలు ఎవరూ ఊహించని విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారని నారా లోకేష్ అన్నారు.

**ఈ నెల 13న వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన**

మీరు ఇచ్చిన మెజార్టీ కొండంత బలం. దశాబ్దాల కల వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి. ఏపీలో మొదటి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంగళగిరి నియోజకవర్గానికి శాంక్షన్ అయింది. ఈ నెల 13న శంకుస్థాపన చేస్తున్నాం. ఏడాదిలోగా పూర్తిచేస్తాం. చిల్లపల్లి శ్రీనివాసరావు బాధ్యత తీసుకుంటారు. పార్క్ లు, చెరువులను అభివృద్ధి చేస్తున్నాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, కరెంట్ ప్రాజెక్టులు చేపడుతున్నాం. జూన్, జులైలో ఆ కార్యక్రమాలు కూడా చేపడతాం. కొండ దిగువన లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనం తర్వాత పానకాల స్వామి గుడికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని చాలామంది చెప్పారు. దీంతో ఉచితంగా బస్సు ఏర్పాటుచేశాం. మంగళగిరి, తాడేపల్లి నుంచి ఎయిమ్స్ కు వెళ్లేందుకు రెండో బస్సు కూడా ఉచితంగా ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగింది. ఇచ్చిన ప్రతి హామీ పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటూ పోతున్నామని లోకేష్ అన్నారు.

**రోజురోజుకీ ఇంటి పట్టాల సంఖ్య పెరుగుతోంది**

దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న ఇళ్లకు శాశ్వత ఇంటి పట్టా ఇవ్వాలని ఆనాడు కోరారు. తొలి విడత సంవత్సరంలోగానే ఇస్తానని చెప్పా. ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు ఇచ్చేందుకు మరో సంవత్సరం పడుతుందని ఆనాడే చెప్పా. అటవీ, కాలువ, కొండపోరంబోకు భూములకు కొంత సమయం పడుతుంది. ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకే మీ లోకేష్ ఈ రోజు మీ ముందు నిలబడ్డాడు. కూటమి నాయకులందరూ కలిసికట్టుగా అధికారులతో మీ ఇంటికి వచ్చి కప్పు కాఫీ కూడా తాగకుండా కొలతలు తీసుకుని వివరాలు సేకరించారు. రెవెన్యూ మంత్రి అనగాని తో మాట్లాడి సహకరించాలని కోరా. ఈ జీవో రాష్ట్ర ప్రజలకు కూడా పనికి వస్తుందని చెప్పా. అనగాని ప్రోత్సాహంతో ఈ రోజు మంగళగిరి నియోజకవర్గంలో మొదటి విడతలో సుమారుగా 3200 కుటుంబాలకు ఉచితంగా ఇంటి పట్టాలు ఎన్డీయే ప్రభుత్వం అందజేయడం జరుగుతోంది. ఈ సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.

**మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తాం**

ఈ ఆస్తి విలువ వెయ్యి కోట్ల రూపాయలు. నేనిచ్చే పట్టాతో వెంటనే రిజిస్టర్ చేసుకోవచ్చు. రెండేళ్ల తర్వాత అమ్ముకునే హక్కు కూడా వస్తుంది. శాశ్వత హక్కు ఎన్డీయే ప్రభుత్వం మీకు అందజేస్తోంది. ఇది మనందరి దశాబ్దాల కల. ఆ హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం. విద్యాశాఖ మంత్రిగా లీప్ (లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాలతో మొదటి స్కూల్ మంగళగిరి నియోజకవర్గంలోనే అభివృద్ధి చేయబోతున్నాం. 50 రోజుల్లో పాఠశాల రూపురేఖలు మారిపోవాలని అధికారులతో చెబుతున్నా. పట్టుదలతో పనిచేస్తున్నా.

**హామీలను యుద్ధప్రాతిపదికన అమలుచేస్తాం**

మంగళగిరి ప్రజలు అన్నివిధాలుగా నాకు అండగా నిలిచారు. అవినీతి రహిత పాలన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుని అహర్నిశలు పనిచేస్తా. సూపర్ సిక్స్ లో కొన్ని హామీలు మే నెలలో నిలబెట్టుకోబోతున్నాం. మంగళగిరికి ఇచ్చిన ప్రత్యేక హామీలను యుద్ధప్రాతిపదికన అమలుచేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నంద%ీ% అబద్దయ్య టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీమతి తమ్మిశెట్టి జానకి దేవి నేతలు కాండ్రు శ్రీనివాసరావు ఆరుద్ర భూలక్ష్మి ఆకుల జయ సత్య షేక్ రియాజ్ తోటపార్థసారథి గుత్తికొండ ధనుంజయ రావు ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ఇంకా పలువురు టిడిపి కూటమి నేతలు పాల్గొన్నారు.

## మూడు రోజులు తెలంగాణకు

# భారీ వర్ష సూచన

వీస్తున్నాయని శ్రీనివాస్ తెలిపారు. అవి వీయడం వల్ల మేఘాలు ఏర్పడి సాయంత్రం వర్షాలు పడుతున్నాయని వివరించారు. తిరిగి ఉదయం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. రాబోయే మూడు, నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. రాజస్థాన్ నుంచి కోస్తాకు వెళ్తున్న ఉపరితల అవర్తనం కారణంగా తెలంగాణలో వానలు పడే అవకాశముందని, ఈ సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు, జల్లులు పడతాయన్నారు. రాబోయే నాలుగు రోజులు కూడా గత 30 ఏళ్ల నుంచి ఉష్ణోగ్రతలకు అటు ఇటుగా 1 డిగ్రీ పెరిగే అవకాశముందని వాతావరణశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు.

ద్రోణి, ఉపరితల అవర్తనం కారణంగా తేమ గాలులు ప్రవేశించి వర్షాలు కురుస్తున్నాయన్న ఆయన వాతావరణంలోని వేడిని తగ్గించే అంత తేమ గాలులు వీయడం లేదని వివరించారు. మేఘాల్లో అనిశ్చితి ఏర్పడడం, మరోవైపు తేమగాలులు నీటి బిందువులుగా ఏర్పడి, మంచుగా మారుతాయని, అప్పుడు వాటికి పాజిటివ్, నెగటివ్ ఛార్జీలు డెవలప్ అవుతాయని, దీని డిశ్చార్జీనే మెరుపు, పిడుగులు అంటారని, ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

**తెలంగాణలో భిన్నమైన వాతావరణం :**

తెలంగాణ లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో క్యూములో నింబస్ మేఘాలు ఏర్పడ్డాయి. దీంతో ఉత్తర తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, జగిత్యాల, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినట్లు తెలిపారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 42 నుంచి 44 డిగ్రీల వరకూ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయన్నారు. గత ఏడాది ఏప్రిల్ తో పోలిస్తే 1 నుంచి 2 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. శనివారం సైతం పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. దీనికి తోడు ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పథకం:మంత్రి సీతక్క

రుణాలు, రూ.10 కోట్ల బ్యాంకుల లింకేజీ మంజూరు చేశామని అన్నారు. గుంజేడు ముసలమ్మ ఆలయాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి రూ.50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభుత్వం ఆలయ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్

ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హెూంశాఖ తరపు న్యాయవాది సమయం కోరారు. ఈ నెల 21 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సభకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ నెల 17 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# ఎన్ఆర్ఎస్సీతో హైడ్రా ఒప్పందం..

డైరెక్టర్ డా.ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించి హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా ముందున్న లక్ష్యమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు ఇలా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల సమాచారం ప్రజలకు అందుబాటులోకి తీసుకురాడానికి ఎన్ఆర్ఎస్సీతో నేడు కుదుర్చుకున్న ఒప్పందం మైలురాయి లాంటిదన్నారు.

1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ఆర్ఎస్సీ శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యమన్నారు.

**చెరువుల పునరుద్ధరణ చర్యలు తీసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ..**

చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పర్యావరణ హితమైన నగరాన్ని రూపొందించడానికి ఇంత పెద్దయెత్తున చర్యలు తీసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందని ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ డా.ప్రకాష్ చౌహాన్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే.. దేశంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్ పేరుగాంచుతుందని అన్నారు. హైడ్రా చర్యలతో ఇది సాధ్యమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

# 14/14 సెల్‌లో రాణా నిర్బంధం

పారా మిలిటరీ సిబ్బందిని వెలుపల మోహరించారు. అనుమతి లేకుండా ఏ ఒక్కరినీ లోనికి అనుమతించడం లేదు, తుదకు మీడియా సిబ్బందిని కూడా అనుమతించలేదు. రాణా రాకకు ముందు గురువారం రాత్రి పాటియాలా హౌస్ కోర్టు ప్రాంగణంలో నుంచి భద్రత కారణాలపై మీడియా సిబ్బందిని బయటకు పంపారు. రాణా సెల్‌లో అనేక అంచెల డిజిటల్ భద్రత వ్యవస్థలు ఏర్పాటు చేశారు. వాటిలో ప్రతి అంగుళాన్ని పసిగట్టే సిసిటివి కెమెరాలు ఉన్నాయి. 12 మంది నిర్దేశిత ఎన్ఐఎ అధికారులను మాత్రమే లోనికి వెళ్లనిస్తారు. గదిలో నేలపై ఒక పరుపు ఉన్నది. సెల్ లోపలే ఒక బాత్‌రూమ్ ఉన్నది.

అంటే అతని కదలికలను పరిమితం చేశారన్న మాట. కనీసావసరాలు భోజనం, తాగు నీరు, మందులు అన్నిటినీ అతనికి లోపలే అందజేస్తారు. 64 ఏళ్ల పాకిస్తానీ సంతతి కెనడా జాతీయుడు రాణా యుఎస్ నుంచి అప్పగింత విమానంలో గురువారంఢిల్లీ చేరుకున్నాడు. కొన్ని గంటల అనంతరం అతనిని పాటియాలా హౌస్‌లోని ప్రత్యేక ఎన్ఐఎ న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. కోర్టు గదిలో నుంచి అత్యవసరం కాని సిబ్బంది అందరినీ పంపివేశారు. ప్రత్యేక ఎన్ఐఎ ధర్మాసనానికి సారథ్యం వహిస్తున్న న్యాయమూర్తి చందర్ జిత్ సింగ్ అతనికి 18 రోజుల ఎన్ఐఎ కస్టడీని మంజూరు చేశారు. ఎన్ఐఎ 20 రోజుల కస్టడీ కోరింది. న్యాయవాది లేకుండా హాజరైన రాణాకు న్యాయమూర్తి అతనికి ఢిల్లీ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా న్యాయ సహాయం అందజేయనున్నట్లు తెలియజేశారు. అతనికి ప్రాతినిధ్యం వహించేందుకు న్యాయవాది పీయూష్ సచ్‌దేవాను ఆ తరువాత నియమించారు.

సత్యమేవ జయతే



## విద్యార్థులకు బిగ్ అలర్ట్.. రేపు హాలిడే కాదు వర్కింగ్ డేనే



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్రంలోని స్కూల్ విద్యార్థులకు బిగ్ అలర్ట్. రేపు రెండో శనివారం(ఏప్రిల్ 12). సాధారణంగా రెండో శనివారం నాడు స్కూళ్లకు హాలిడే. కానీ రేపు వర్కింగ్ డేగా ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు తెరిచే ఉండనున్నాయి. మొత్తానికి రెండో శనివారం రద్దయింది.

ఇక ఒకటో తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు రేపు ఇంగ్లీష్ ఎగ్జామ్, ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు సోషల్ స్టడీస్, 8, 9వ తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు.

## అధికారుల నిర్లక్ష్యం కారణంగా జనవరి 27 తారీఖున దళిత బంధు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన కూడా దళిత బంధు పథకాన్ని అమలు చేయకుండా ప్రభుత్వ అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యాన్ని గౌరవ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది



సత్యమేవ జయతే - హుజురాబాద్ హుజూరాబాద్ : త్వరలోనే గౌరవ కలెక్టర్ గారు మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మండల ఎంపీడీవోలను మరియు మున్సిపల్ కమిషనర్లను అందరిని కలిపి ఒక రివ్యూ నిర్వహించి

ప్రభుత్వం దళిత బంధు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా వారు ఎందుకు పథకాన్ని అమలు చేయడం లేదో ఆ రివ్యూ మీటింగ్ లో అడిగి తెలుసుకుంటాననిలి మరోసారిదళిత బంధు రెండో విడత జాప్యం జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది .

అతి త్వరలోనే లబ్ధిదారులు అందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ గారిని కల్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆకనపల్లి శిరీష అక్కగారు

రామంచ రాకేష్, సరిగమల విజయ్, అంబాల శంతన్, నాగవెల్లి పైడి

తదితర దళిత బంధు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## భారతదేశ మొట్టమొదటి విద్యా విప్లవం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి 119వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న శిరీష ఆకినపల్లి ..



సత్యమేవ జయతే - హుజూరాబాద్ హుజూరాబాద్ : జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర అన్న గారి పిలుపుమేరకు ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గం హుజరాబాద్లో జ్యోతిరావు పూలే గారి జయంతి ఉత్సవాల్లో అతిథిగా పాల్గొని ఆయన చేసిన త్యాగాల ఫలితమే ఈరోజు మహిళ లోకం తమకు నచ్చినట్టుగా విధినభ్యసిస్తూ అన్ని రంగాల్లో ముందుండా ముందుంటున్నారని దానికి ఎప్పుడు జ్యోతిరావు పూలే గారికి దంపతులకు ఆమె రుణపడి ఉంటానని తెలియజేస్తూ భవిష్యత్ తరాలకు మహనీయులు చేసిన త్యాగాలని తెలియజేసే బాధ్యత మనందరి మీద ఉన్నదని ఈ సందర్భంగా శిరీష గారు చెప్పారు..

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మన్న . అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ మారేపల్లి శ్రీనివాస్, మొలుగురి ప్రభకర్,తునికి సమ్మయ్య,షనిగరమ్ భాస్కర్,సంజీవ్ ఎమ్మార్పీఎస్ నాయకులు రామచంద్రం, బాబు, పుష్ప,జనార్దన్ ,వెంకన్న , వేల్పుల రత్నం మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇతర ప్రజా సంఘాల నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ... ఏర్పాటు చేయకముందే ప్రజాభిప్రాయా సేకరణ చేపట్టాల్సి ఉండే..









## డంపింగ్ యార్డ్ తొలగించాలని ఈరోజు నుండి ఉగ్రరూపం దాల్చిన మండల జేఏసీ ప్రజా సంఘాల పోరాట వేదిక... ఈరోజు మాత్రం కేవలం నల్లవల్లి, ప్యారానగర్, కొత్తపల్లి, మంబాపూర్, గ్రామాల ప్రజలే తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారీగా నిలబడి వారి అభిప్రా పత్రాలను ఇస్తున్నారు... అనుమతులు లేకుండానే అటవీ భూముల్లో నూతన బీటీ ఫోర్ లైన్స్ రోడ్డు నిర్మాణం ఎలా చేశారని మండల జేఏసీ నాయకులు ప్రశ్నించారు... డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలంటూ ప్రభుత్వ అనుమతులు ఇప్పటివరకు లేవు ఈ నెల 18 వరకు కోర్టు స్టే ఉన్నందున అట్టి విషయంపై మాట్లాడలేము.. ఆర్డీవో రవీందర్ రెడ్డి..

**సత్యమేవ జయతే - గుమ్మడిదల**

డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రారంభోత్సవం చేయకముందే నిర్వహించాల్సిందని నాడు చేయాల్సిన పని నేడు చేయడం పట్ల మండల జేఏసీ ప్రజాసంఘాల పోరాట వేదిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ ప్యారానగర్ పరిసర ప్రాంతంలో గత రెండు నెలల క్రితం అర్ధరాత్రి వివిధ రాజకీయ పార్టీల నాయకులను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అరెస్టు లు చేసి డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులు ప్రారంభించడం పట్ల మండల రైతాంగం మహిళలు ఆవేదనకు గురయ్యారు వెంటనే నిరుత్సాహపడకుండా ఆయా గ్రామాల రైతులు మండల పరిధిలోని ప్యారానగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ పై నేటి నుండే పోరాటం చేయాలని దృఢ సంకల్పంతో శుక్రవారం నాటికి 66 రోజులుగా మండల వ్యాప్తంగా నిరవధిక సమ్మెలు కొనసాగిస్తున్నప్పటికీ ఈ నెల మూడు తారీకు డంపింగ్ యార్డ్ పై ప్రజాభిప్రాయ సేకరణ 15 తారీకు లోపు ప్రజల అభిప్రాయాన్ని తహసిల్దార్ కు తెలియజేయాలని నల్లవల్లి పంచాయతీ కార్యాలయానికి నోటీస్ వేయడంతో మండల వ్యాప్తంగా అట్టి నోటీసుపై స్పందించి దశలవారీగా గ్రామల రైతులు మహిళలు యువకులు ప్రజల వారి వారి అభిప్రాయపత్రాలను నేటి నుండి తహసిల్దార్ కార్యాలయంలో అందజేస్తున్నారు ఇట్టి విషయంపై ఆర్డిఓ రవీందర్ రెడ్డి వివరణ కోరగా ప్రస్తుతం ఏర్పాటు చేసినటువంటి డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రక్రియ విషయంపై తాము మాట్లాడమంటూ ఈనెల 18 వరకు ఉన్నత న్యాయస్థానం స్టే విధించడంతో అప్పటి వరకు ఎలాంటి పనులు గాని నిర్వహించబోమన్నారు తదనంతరం ఉన్నత అధికారులు ఆదేశానుసారం చెపుతామన్నారు ప్రస్తుతం ప్రజాభిప్రాయ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు భారీ పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మహిళలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా మా గోడు వినాలంటూ ఏర్పాటు చేసినటువంటి డంపింగ్ యార్డ్ ను తొలగించి మా ప్రాంతం కలుషితం కాకుండా వన్యప్రాణుల సంరక్షణ తో పాటు వ్యవసాయ ఆధారిత ప్రాంతం పచ్చని పల్లె వాతావరణం కలుషితం చేయొద్దని మొల పెట్టుకుంటున్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతా రైతుల మనోభావాలను పరిగణంలోకి తీసుకొని డంపింగ్ యార్డ్ రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైతు కుమ్మరి ఆంజనేయులు : -

పచ్చని పల్లె వాతావరణం లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో అటవీ ప్రాంతం వన్యప్రాణులు వ్యవసాయ పంట పొలాలు పూర్తిగా కలుషితమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు గత పాలకులు చేసిన తప్పిదం వల్ల ప్రాంత రైతాంగం ఆవేదనకు గురవుతుందని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం గా ఏర్పడినటువంటి నూతన ప్రభుత్వం ప్రాంతా రైతు కుటుంబాల మనుగడను పరిగణంలోకి తీసుకొని వెంటనే ఏర్పాటు చేసినటువంటి డంపింగ్ యార్డ్ ను తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

రైతు ఎన్నెల్లి శాంతమ్మ : -

వ్యవసాయ ఆధారిత ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్యకరమైన కూరగాయలు పాలు పెరుగు పౌష్టిక ఆహారం తదితర వస్తువులను హైదరాబాదుకు ఎగమతి చేసినప్పటికీ ప్యారనగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ అన్ని పంటలు పండకుండా కలుషితమైపోతాయని గ్రామాల ప్రజల జీవన్మనగాడ గుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ ఆధారిత ప్రాంతం ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ఏర్పాటు చేసినటువంటి డంపింగ్ యార్డ్ ను తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.

మహిళా రైతు జింక ఇందిరా : -

అటవీ ప్రాంతంలో జీవిస్తున్నటువంటి వన్యప్రాణులతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాల ప్రజలు పిల్లలు వృద్ధులు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నందువల్ల ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించి ప్రాంత ప్రజల తో పాటు వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉన్నదని అందుకే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ ను తొలగించే దిశగా ప్రక్రియను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఎట్టకేలకు భారత్‌కు ముంబై దాడుల సూత్రధారి..






26/11 ముంబై ఉగ్రవాద దాడుల సూత్రధారి తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి భారతదేశానికి రప్పించారు. %చీ×ూ% అతన్ని అరెస్టు చేసింది. పాటియాలా హౌస్ కోర్టు అతన్ని 18 రోజుల రిమాండ్‌కు పంపింది. రాణాను ప్రత్యేక గల్ఫ్‌స్ట్రీమ్ విమానంలో భారతదేశానికి తీసుకువచ్చారు. రానా భారతదేశానికి ఎలా చేరుకున్నాడో తెలుసుకుందాం.%ముంబైలో జరిగిన 26/11 ఉగ్రవాద దాడులకు ప్రధాన సూత్రధారి, ఉగ్రవాది తహవ్వూర్ హుస్సేన్ రాణా ఎట్టకేలకు భారతదేశానికి తిరిగి వచ్చాడు. భారతదేశానికి చేరుకున్న తర్వాత అతన్ని కోర్టులో హాజరుపరిచారు. పాటియాలా హౌస్ కోర్టు రాణాను 18 రోజుల రిమాండ్‌కు పంపింది. ఐఎస్ఐలో పనిచేసి, లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామీ వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగి ఉన్న తహవ్వూర్ రాణాను ప్రత్యేక విమానంలో భారతదేశానికి తీసుకువచ్చారు. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో భారతదేశానికి చేరుకున్న రాణాను.. %ఖూ్రూూ% కింద %చీ×ూ% బృందం అధికారికంగా అరెస్టు చేసింది.

%చీ×ూ% రాణాను పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచింది. ఈ సమయంలో, ముంబై దాడులలో అతని ప్రమేయానికి సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించారు. 26/11 ముంబై దాడులకు సంబంధించి రాణా పంపిన ఈమెయిల్స్ సహా కేసుతో సంబంధం ఉన్న బలమైన ఆధారాలను పాటియాలా హౌస్ కోర్టుకు సమర్పించింది %చీ×ూ%. ఉగ్ర కుట్రను వెలికితీయడానికి కస్టోడియల్ విచారణ చాలా కీలకమని కోర్టుకు తెలిపింది. ఉగ్రవాద దాడులను నిర్వహించడంలో రాణా పాత్రపై %చీ×ూ% అధికారులు మరింత లోతుగా దర్యాప్తు జరపనున్నారు.

పాకిస్తాన్‌లో జన్మించిన కెనడియన్ పౌరుడు తహవ్వూర్ హుస్సేన్ రాణా 26/11 ముంబై ఉగ్రవాద దాడుల్లో కీలక నిందితుడు గురువారం(ఏప్రిల్ 10) అమెరికా నుండి రహస్యంగా చార్టర్డ్ బిజినెస్ జెట్‌లో న్యూఢిల్లీకి తీసుకువచ్చారు. మీడియా కథనాల ప్రకారం, ఈ అప్పగింత ఆపరేషన్ గల్ఫ్‌స్ట్రీమ్ %+%550 ఉపయోగించి జరిగింది. ఈ విమానాన్ని వియన్నాకు చెందిన చార్టర్ సర్వీస్ నుండి అద్దెకు తీసుకున్నారు. ఈ జెట్ బుధవారం స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2.15 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 11.45 గంటలకు) ఫ్లోరిడాలోని మయామి నుండి బయలుదేరింది. అదే రోజు స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు) రొమేనియాలోని బుకారెస్ట్‌లో అది ల్యాండ్ అయింది. దాదాపు 11 గంటల పాటు రొమేనియన్ రాజధానిలో నిలిపివేశారు. గల్ఫ్‌స్ట్రీమ్ గురువారం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6.15 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 8.45) బుకారెస్ట్ నుండి బయలుదేరి నేరుగా న్యూఢిల్లీకి బయలుదేరింది. అక్కడ గట్టి భద్రత మధ్య ల్యాండ్ అయింది. రాణా ఢిల్లీలో అడుగుపెట్టిన వెంటనే, జాతీయ దర్యాప్తు సంస్థ అతన్ని అధికారికంగా అరెస్టు చేసింది.

భారత దర్యాప్తు సంస్థ %చీ×ూ% 2011 సంవత్సరంలో తహవ్వూర్ రాణాపై తన చార్జిషీట్ దాఖలు చేసింది. దీని తరువాత, 2019 డిసెంబర్ 4న మొదటిసారిగా, దౌత్య మార్గాల ద్వారా రాణాను అప్పగించాలని భారతదేశం డిమాండ్ చేసింది. జూన్ 10, 2020న రాణాను తాత్కాలికంగా అరెస్టు చేయాలని డిమాండ్ చేయగా, జూన్ 22, 2021న అమెరికా ఫెడరల్ కోర్టులో తహవ్వూర్ రాణాను అప్పగించడంపై విచారణ సందర్భంగా భారతదేశం ఆధారాలను సమర్పించింది.

రెండు సంవత్సరాల క్రితం, మే 16, 2023న, కాలిఫోర్నియా జిల్లా కోర్టు అతన్ని అప్పగించాలని ఆదేశించింది. దీని తరువాత, తహవూర్ అమెరికాలోని అనేక కోర్టులలో అప్పీల్ దాఖలు చేశాడు. కానీ అతని పిటిషన్లన్నీ తిరస్కరించారు. రెండు దేశాల మధ్య ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం అతన్ని భారతదేశానికి పంపవచ్చని కోర్టు తన నిర్ణయంలో పేర్కొంది.

గత సంవత్సరం, రాణాను అప్పగించాలన్న భారతదేశం చేసిన అభ్యర్థనకు అమెరికా ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. నవంబర్ 13న, రానా %ఖూ% సుప్రీంకోర్టులో రిట్ ఆఫ్ సర్టియోరారీ కోసం పిటిషన్ దాఖలు చేశాడు. కానీ అది తిరస్కరణకు గురైంది. ఫిబ్రవరి 27న, అతను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎలెనా కగన్ మార్చి 6న తిరస్కరించారు. ఈ తుది నిర్ణయం తర్వాత, రాణాను భారతదేశానికి తీసుకువచ్చారు.

# బీసీ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ని బిందెశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ కు ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : తేదీ 13 ఏప్రిల్ 20 25 ఆదివారం 9 గంటలకు బీసీ ఆరాధ్య దైవం బిపి మండల్ బిసి కమిషన్ చైర్మన్ బిపి మండల్ అవార్డ్స్ ఫంక్షన్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం కొరకు జంట నగరాల నుండి యే గాక 33 జిల్లాల నుండి బీసీ ప్రముఖ నాయకులను అభిమానులను ముఖ్య కార్యకర్తలను ఆహ్వానించడం జరిగింది ఇందులో భాగంగా అన్న మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారిని గౌరవప్రదంగా మండల ఫంక్షన్ అవార్డ్స్ కు ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ తలసాని గారితో మాట్లాడుతూ తప్పనిసరి మీ మిత్ర బృందం కార్యకర్తలు అభిమానులు అందరితో కలిసి అవార్డు ఫంక్షన్కు వచ్చి జయప్రదం చేయాలని కోరడం జరిగింది. తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు కూడ మర్యాదపూర్వకంగా నా మిత్రమండలి కార్యకర్తలు అభిమానులతో కలిసి వచ్చి మండల

అవార్డుల ఫంక్షన్ సమావేశాన్ని విజయవంతం చేస్తామని చెప్పడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆహ్వాన పత్రం ఇచ్చి శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్




బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బిసి సంఘం అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ అడ్వకేట్, శేరిలింగంపల్లి సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ యాదవ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ గారు కలిసి ఆహ్వానించడం జరిగింది. వేదిక. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ తేదీ. 13 ఏప్రిల్ 20 25 ఆదివారం సమయం. 9 గంటలకు.

# తెలంగాణ అమర్‌నాథ్ యాత్ర..
# ప్రారంభమైన సలేశ్వరం జాతర











సత్యమేవ జయతే - సలేశ్వరం
సలేశ్వరం : ఎత్తయిన కొండలు.. దట్టమైన అడవి మీదుగా లోతట్టు ప్రాంతంలో సహజసిద్ధ జలపాతాన్ని దాటుకుంటూ.. పున్నమి వెన్నెలలో చెంచుల కులదైవాన్ని దర్శించు కోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు. రాళ్లు, రప్పలను సైతం లెక్క చేయకుండా దాదాపు 4 కి.మీ. మేర నడక మార్గాన వెళ్లి స్వామిని దర్శించు కుంటారు. అందుకే అత్యంత సాహసోపేత యాత్రగా చెబుతారు.

దక్షిణాది అమర్‌నాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం లింగమయ్య జాతర ప్రారంభమైంది. శుక్రవారం షురువైన జాతర మూడురోజులపాటు సాగనున్నది. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రవేశానికి అనుమతిస్తారు. ఇక్కడ చెంచులే పూజారులుగా వ్యవహరించడం విశేషం. ఎత్తయిన కొండలు.. దట్టమైన అడవి మీదుగా లోతట్టు ప్రాంతంలో సహజసిద్ధ జలపాతాన్ని దాటుకుంటూ.. పున్నమి వెన్నెలలో చెంచుల కులదైవాన్ని దర్శించు కోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు. రాళ్లు, రప్పలను సైతం లెక్క చేయకుండా దాదాపు 4 కి.మీ. మేర నడక మార్గాన వెళ్లి స్వామిని దర్శించు కుంటారు. అందుకే అత్యంత సాహసోపేత యాత్రగా చెబుతారు. దర్శనానికి వెళ్లేముందు 'వస్తున్నాం లింగమయ్యా'.. అని, తిరిగి వెళ్లే సమయంలో 'వెళ్లొస్తాం లింగమయ్యా'.. అంటూ దారి పొడవునా నామస్మరణ మార్మోగనున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ యాత్ర చేసిన వారు ఇక్కడి అందాలను జీవితాంతం గుర్తుంచుకుంటారు. నల్లమల అడవుల్లో సాగించే ప్రయాణం ఆద్యంతం ఆహ్లాదకరం.. ఎత్తయిన కొండలు.. లోయలు.. పక్షుల కిలకిలరావాలు.. దట్టమైన అటవీ ప్రాంతాన్ని దాటుకుంటూ సాగించే ప్రయాణంలో అనేక అనుభూతులుంటాయి. చెంచులే పూజారులుగా జరిపే నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లోని సలేశ్వరం ఉత్సవాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. దారిపొడవునా అటవీ అందాలు, ప్రముఖ శైవ క్షేత్రాలు, కనువిందు చేసే జలపాతాలు, అనేక రకాల వన్యప్రాణులు యాత్రికులను ఇట్టే కట్టిపడేస్తాయి.

దారి పొడవునా అపురూప దృశ్యాలే..

నల్లమల కొండపై నుంచి జాలువారే జలపాతాలు.. పచ్చదనంతో నిండిన కొండలు.. కోనలు.. లోయలు.. గుహలు.. ఎటుచూసినా ప్రకృతి రమణీయతే.. ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో లింగమయ్య కొలువుదీరడం నల్లమల వాసుల పుణ్యమని చెప్పొచ్చు. చెంచుల కులదైవం లింగమయ్య (పరమశివుడు) దర్శనం పూర్వజన్మ సుకృతం.. సలేశ్వరం జాతర ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగుతుంది. ఉగాది తరువాత తొలి పౌర్ణమికి జాతర మొదలవుతుంది. సలేశ్వరం లింగమయ్య దర్శనానికి ఉమ్మడి జిల్లాతోపాటు తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతించనున్నారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దారిపొడవునా భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. దాతలు ఉచిత అన్నదాన శిబిరాలు, చలివేంద్రాలు, వసతి ఏర్పాటు చేస్తారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు స్వామి దర్శనానికి వస్తుంటారు.

సలేశ్వరం చేరుకోండిలా..

శ్రీశైలం–హైదరాబాద్ రహదారిలో ఫరహాబాద్ పులిబొమ్మ నుంచి లోపలికి వెళ్లాలి. 35 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవుల్లో సలేశ్వరం క్షేత్రం ఉంటుంది. పది కిలోమీటర్ల దూరం వెళ్లగా నే రోడ్డు పక్కన నిజాం కాలం నాటి పురాతన కట్టడం ఉంటుంది. అయితే, లింగాలలోని కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్దతేరును భక్తులు దర్శించుకొని లింగాల నుంచి వయా అప్పాయిపల్లి మీదుగా గోర్జా గుండాల వరకు వాహనాల ద్వారా.. అటు నుంచి 15 కిలోమీటర్లు కాలినడకన సలేశ్వరంకు భారీ సంఖ్య లో తరలివెళ్తారు. ఫరహాబాద్ నుంచి వెళ్లే భక్తులు నిజాం విడిది నుంచి ఎడమవైపున 23 కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత సలేశ్వ రం బేస్‌క్యాంపు వస్తుంది. అక్కడ రాంపూర్ చెంచుపెంట వద్ద వా హనాలు పార్కింగ్ చేయాలి. అక్కడి నుంచి సలేశ్వరం జలపాతం చేరుకోవడానికి 4 కిలోమీటర్ల దూరం నడవాలి. రాంపూర్ చెంచు పెంట నుంచి సలేశ్వరం వరకు భక్తులకు దాతలు తాగునీటిని ఏర్పా టు చేయనున్నారు. ఈ చెంచు పెంట దాటిన అనంతరం వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించారు.

మోకాల చెర్వు, గాడిదదొన్న కాల్వ వద్ద భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచి మైసమ్మకట్ట, పాపనాశనం, లోయప్రాంతం, భైరవుడి గుడి, లోయలోకి ముందుకు దిగితే శంకుతీర్థం, సలేశ్వర తీర్థం గుండాలు వస్తాయి. నడక దారిలో 250 అడుగుల నుంచి 400 అడుగుల ఎత్తు ఉండే రెండు సమాంతర గుట్టలు.. వాటి మ ధ్యలో లోతైన లోయలోకి జలధార పడుతుంది. తూర్పు గుట్టకు స మాంతరంగా అర కిలోమీటర్ దిగి తరువాత దక్షిణం వైపునకు తిరిగి పశ్చిమ వైపున ఉన్న గుట్టపైన కిలోమీటర్ నడవాలి. ఆ గుట్ట కొనను చేరుకున్న తరువాత మళ్లీ ఉత్తరవైపునకు తిరిగి గుట్టల మ ధ్య లోయలోకి దిగాలి. ఆ దారిలో ఎన్నో గుహలు, సన్నని జలధారలు కనిపిస్తాయి. గుండం కొంత దూరం ఉండగానే.. లోయ అడు గు భాగానికి చేరుకుంటాం. గుండం నుంచి పారే నీటి ప్రవాహం వెంట రెండు గుట్టల మధ్య ఇరుకైన లోయ ఉంటుంది. ఇక్కడ చా లా జాగ్రత్తగా నడవాలి. ఒక్కోచోట బెత్తెడు దారి మాత్రమే ఉంటుం ది. గుండం చేరిన తర్వాత అక్కడి దృశ్యం చాలా అందంగా కనిపిస్తుంది. గుండంలోని నీరు అతి చల్లగా ఉంటుంది. అనేక వనమూలికలతో కలిసిన ఆ నీరు ఆరోగ్యానికి మంచిదని.. భక్తులు నీటిని తీసుకెళు ుంటారు. గుండం ఒడ్డు వైపు తూర్పు ముఖంగా రెండు గుహలు ఒకదానిపై ఒకటి ఉంటాయి. ఆ గుహలోనే ప్రధాన దైవమైన లింగమయ్యస్వామి కొలువుదీరాడు. కింది గుహలో కూడా లింగం ఉంటుంది. గుడి ముందు మాత్రం వీరభద్రుడు, గంగమ్మ విగ్రహాలున్నాయి.

ప్రత్యేక బస్సులు..

సలేశ్వ రం క్షేత్రానికి నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి డిపోల నుంచి ప్రత్యేక బస్సులను అధికారులు నడిపిస్తున్నారు. అచ్చంపేట నుంచి మొదటి బస్సు ఉదయం 6 గంటలకు బయలుదేరుతుండగా, చివరి బస్సు సాయంత్రం 4 గంటలకు ఉంటుంది. ఈ బస్సు ద్వారా అప్పాపూర్ పెంటకు చేరుకుని అక్కడి నుంచి ఆటోల్లో సలేశ్వరం వెళ్లవచ్చు.

## జాబ్ మేళాలో తొక్కిసలాట.. ముగ్గురు యువతులకు గాయాలు



సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన జాబ్ మేళాలో తొక్కిసలాట జరిగింది. శనివారం వరంగల్ రైల్వే స్టేషన్ దగ్గరలోని ఎం.కె.నాయుడు హొటల్‌లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత భారీగా తరలిరావడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. మంత్రి రాక కోసం కార్యక్రమాన్ని కొంత సమయం వేచి ఉంటారు. అలాగే ప్రారంభ కార్యక్రమం, మంత్రులు ప్రసంగించి వెళ్లే వరకు నిలిపివేయడంతో ఈ క్రమంలో భారీగా చేరుకున్న నిరుద్యోగ యువతముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. దాంతో హొటల్ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన భారీ అద్దాలు పగిలిపోవడంతో ముగ్గురు యువతులకు గాయాల్యాయి. వెంటనే స్పందించిన పోలీసులు క్షతగాత్రులను ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. కాగా, ఇరుకుగా ఉన్న హొటల్లో భారీ కార్యక్రమాన్ని నిర్వహించడంపై పలువురు నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఛలో డిల్లీ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్ని.




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ధనవంతులు మరియు పేదల మధ్య విభజింప బడి సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లు భరించరాని స్థాయికి చేరుకున్నాయి.యువతరం ఎదుర్కొంటున్న విద్య, వైద్య, ఉపాధి రంగాలలో అవకాశాలు లేక వలసలు వెళుతున్నారు, దేశంలో భరించరాని అధిక ధరలు, జాతీయ ఆస్తుల ప్రైవేటీకరణ, ద్రవ్యోల్బణం, ఇతరత్ర ప్రజా వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేకంగా నేతాజి సుభాస్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తలపెట్టిన ఛలో డిల్లీ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ గారితో పాల్గొన్నా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్,కళ్లేపల్లి రవి తదితరులు.

## మాజీ మంత్రివర్యులు జంట నగరాల హైదరాబాద్ సికింద్రాబాద్ జిల్లా ప్రముఖ బీసీ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారిని బిందెశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ కు ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తేదీ 13 ఏప్రిల్ 20 25 ఆదివారం 9 గంటలకు బీసీ ఆరాధ్య దైవం బిపి మండల్ బిసి కమిషన్ చైర్మన్ బిపి మండల్ అవార్డ్స్ ఫంక్షన్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం కొరకు జంట నగరాల నుండి యే గాక 33 జిల్లాల నుండి బీసీ ప్రముఖ నాయకులను అభిమానులను ముఖ్య కార్యకర్తలను ఆహ్వానించడం జరిగింది ఇందులో భాగంగా అన్న మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారిని గౌరవప్రదంగా మండల ఫంక్షన్ అవార్డ్స్ కు ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ తలసాని గారితో మాట్లాడుతూ తప్పనిసరి మీ మిత్ర బృందం కార్యకర్తలు అభిమానులు అందరితో కలిసి అవార్డు ఫంక్షన్కు వచ్చి జయప్రదం చేయాలని కోరడం జరిగింది. తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు కూడ మర్యాదపూర్వకంగా నా మిత్రమండలి కార్యకర్తలు అభిమానులతో కలిసి వచ్చి మండల

అవార్డుల ఫంక్షన్ సమావేశాన్ని విజయవంతం చేస్తామని చెప్పడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆహ్వాన పత్రం ఇచ్చి శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బిసి సంఘం అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ అడ్వకేట్, శేరిలింగంపల్లి సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ యాదవ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ గారు కలిసి ఆహ్వానించడం జరిగింది.

## రేపు మద్యం దుకాణాలు బంద్




సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 12న ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు మద్యం, కల్లు దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు మూసివేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్టార్ హొటల్స్, రిజిస్టార్ క్లబ్స్‌కు ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపులున్నట్లు వెల్లడించారు.

## ఇంటర్‌లో ద్వితీయ భాషగా సంస్కృతం..

## విద్యార్థులను మాతృభాషకు దూరం చేయడం మంచిదికాదు: వెంకయ్యనాయుడు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : మార్కుల కోసం విద్యార్థులను మాతృభాషకు దూరం చేయడం మంచిదికాదని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. ఇంటర్ ద్వితీయ భాషగా సంస్కృతం ఉంచాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసి విచారించానన్నారు. మార్కుల దృష్ట్యా ఉంచాలని చూస్తే మాత్రం పునరాలోచన చేయాలని సూచించారు. సంస్కృతం బోధించడంలో తప్పులేదని, సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మభాష ఆలంబనగా నిలుస్తుదని చెప్పారు. 'ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ స్థాయిలో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందన్న వార్తలు విని విచారించాను. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం అయితే మాత్రం, పునరాలోచన చేయాలని సూచిస్తున్నాను. విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు, అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యావిధానం- 2020 సైతం మాతృభాషకు ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.' అని వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు.

## అనుమతిలేదని తేల్చేవారేరీ?

### విద్యా నిబంధనలకు విరుద్ధంగా నగరంలో పాఠశాలలు

- తల్లిదండ్రులను మోసం చేస్తు అడ్మిషన్లు
- ఏడాది చివర్లో కండ్లు తెరుచుకుంటున్న అధికారులు
- రాబోయే విద్యా సంవత్సరానికి అనుమతి ఉన్న పాఠశాలల లిస్టు ప్రకటించేనా?
- చివరి దశలో గుర్తింపు లేదని పాఠశాలలపై చర్యలు
- నష్టపోతున్న విద్యార్థులు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : నగరంలో గుర్తింపులేని పాఠశాలలు విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్నాయి. పాఠశాలకు గుర్తింపే ఉండదు.. ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తారు. అడ్మిషన్ ఫీజు, బుక్స్, యూనిఫాం, ప్రాజెక్టు తదితర పేర్లతో తల్లిదండ్రుల నుంచి అందనకాడికి లాగేస్తారు. ఏ మాత్రం విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా దర్జాగా అడ్మిషన్ల ప్రక్రియ జరుపుతారు. చదువులు చెబుతూ మధ్యమధ్యలో ఫీజుల వసూళ్లు చేపట్టి డబ్బులు సంపాదిస్తారు. చదువులు చివరికి వచ్చేసారికి ఆ ప్రాంతానికి చెందిన డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ అధికారితో బేరసారాలు జరిపి తమ స్కూల్‌కు అనుమతి లేదని మీరే చూసుకోవాలని చేతులెత్తేస్తున్నారు. దీంతో అప్పటి వరకు చదువుకున్న విద్యార్థులంతా చెల్లాచెదురవుతున్నారు. అయితే ఇవి చాలా వరకు బయటకు రాకుండానే కొంతమంది విద్యాశాఖ అధికారులు అనుమతి లేని పాఠశాలలతో లాలూచిపడి మేనేజ్ చేస్తున్నారు.

వేరే స్కూల్ పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. ఇలా నగరంలో మొత్తం సుమారు 2374 పాఠశాలలు ఉండగా ఇందులో సుమారు 477 పాఠశాలలు గుర్తింపు లేకుండా నడుస్తున్నాయి. ఈ రాబోయే విద్యా సంవత్సరానికి అయిన విద్యాశాఖ అధికారులు మేల్కొని గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేసి.. గుర్తింపు ఉన్న పాఠశాలల లిస్టును ప్రకటించేల చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

అనుమతే ఉండదు.. తగ్గేదేలే అంటారు..!

నగరంలో చాలా స్కూల్స్ తమకు అనుమతి లేకున్నా ఫీజుల వసూల్ల విషయంలో తగ్గేదే లే అంటూ వ్యవహరిస్తున్నారు. ఇటీవల 800 మంది విద్యార్థులు చదువుతున్న గోల్కొండలోని అర్చిడ్స్ పాఠశాలకు అనుమతి లేదని అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ తరహాలో అనేక పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి. విద్యాశాఖా అధికారులు దృష్టి సారిస్తే వాటి బాగోతం బయటపడుతుందని విద్యార్థి సంఘాల నాయకులు చెబుతున్నారు.

ఎల్‌కేజీ చదువుకు ఏడాదికి లక్ష రూపాయలు.. పుస్తకాలకు 15వేలు.. దుస్తులు రూ.5000 వేలు ఇలా ఒక్క విద్యార్థికి చదువు చెప్పడానికి తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి ప్రయివేట్ పాఠశాలలు. ఇంత ఫీజు ఏంటని అడిగితే 'మీ ఇష్టం అడ్మిషన్ రద్దు చేసుకోండి.' అంటూ ఎదురుదాడితో పేరేంట్స్‌ను బెదిరిస్తున్నారు.

ఇదెక్కడి అన్యాయం అంటూ విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేస్తే సమాధానం ఉండదని బాధితులు చెబుతున్నారు. దీంతో అందినకాడికి దోచెయ్ అన్నట్టుగా పాఠశాలల యాజమాన్యాలు డబ్బులు దండుకోవడానికి పోటీపడుతున్నాయి. కొన్ని పాఠశాలలు ఇప్పటికే రాబోయే అకాడమిక్ అడ్మిషన్ల ప్రక్రియ కూడా ముగించాయని.. వాటిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నిబంధనలు బేఖాతరు..!

పాఠశాల స్థాపించాలంటే విద్యాశాఖ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా మద్యం దుఖాణాలు, ప్రార్థన మందిరాలకు పాఠశాల దూరంగా ఉండాలి. 24 శాఖల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌ఓసీ) తీసుకోవాలి. భవన రిజిస్ట్రేషన్, అగ్ని మాపకం తప్పనిసరి. అయితే నగరంలో చాలా పాఠశాలలను కేవలం లాభార్జన మీదనే నెలకొల్పుతున్నారు. డీఈడీ, బీఈడీ, లాంగ్వేజ్ పండిట్ కోర్సులను పూర్తి చేయని వారిని ఉపాధ్యాయులుగా నియమించుకుని పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారని ఫిర్యాదులు అందినా డీఈఓ చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఈ విషయం విద్యా శాఖాధికాలకు దృష్టిలో ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. విద్యాశాఖ ప్రమాణాలు పాటించకుండా, వివిధ శాఖల నుంచి అనుమతి తీసుకోకుండా పాఠశాలలను నిర్వహిస్తున్నా తమకు పట్టన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# జీతాల కోసం 3 నెలలుగా ఎదురుచూపులు..

### ఉపాధి ఫీల్డ్ హామీ అసిస్టెంట్ల పస్తులు!

### సుమారు 12,300 మందికి అందని వేతనాలు

- అప్పులతో కుటుంబాలను పోషిస్తున్న సిబ్బంది
- ఏడాదైనా పేస్కేల్ హామీని నెరవేర్చని ప్రభుత్వం



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పస్తులతో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు ఎక్కడా పొంతనలేదని, ఇందుకు తమ దుస్థితే నిదర్శనమని చెప్తున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలతో పనులు చేయించడం, సకాలంలో వేతనాలు అందించడంలో సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది విధులు నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా కూలీలతో పనులు చేయిస్తూ కేంద్రం నుంచి వీలైనంత మేరకు నిధులు రప్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. కానీ వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని చెప్తున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లదే కీలక బాధ్యత

ఉపాధి కూలీలకు ఎంత ఎక్కువగా పనులు కల్పిస్తే అంత భారీ మొత్తంలో నిధులు విడుదలవుతాయి. కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించే బాధ్యతలో ఫీల్డ్ అసిస్టెంట్లు కీలక భాగస్వాములు. వారికి నెలకు రూ.10 వేల వేతనం. ఉపాధి పనుల్లో హరితహారం, డంపింగ్ యార్డులు, నీటినిల్వ పనులు, పండ్లతోటల పెంపకం, నర్సరీల నిర్వహణ, చెరువుల్లో పూడికతీత వంటి పనులను పర్యవేక్షిస్తుంటారు. ఇంత చేస్తున్నా సకాలంలో వేతనాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తమగోడును మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

అమలుకు నోచుకోని పేస్కేల్ హామీ

ఉపాధి హామీ పథకంలో అదనపు ప్రాజెక్టు అధికారులు 2006 నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగానే పనిచేస్తున్నారు. తమను టార్గెట్లు విధిస్తూ పనిభారం పెంచుతున్న ప్రభుత్వం పేస్కేల్ అమలులో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఏపీవోలు మండిపడుతున్నారు. 2024 ఫిబ్రవరి 2న రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న ఏపీవోలకు పే స్కేల్ అమలుచేస్తామని హామీ ఇచ్చారు. ఏడాది దాటినా మంత్రి సీతక్క ఇచ్చిన హామీ అమలుకాలేదని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

వేడుకున్నం.. ఆదుకోండి..

ఏటా కేంద్రం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయిస్తుంది. ఇందులో 60 శాతం కూలీలకు, 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ కింద నిధులు కేటాయిస్తారు. తాజాగా రూ.3,000-4000 కోట్లు సీసీ రోడ్లు, బిల్డింగ్ నిర్మాణాలకు కాంపోనెంట్ నిధులు కేటాయించారు. ఇందులో మాకు కేవలం రూ.100 కోట్లు కేటాయిస్తే ఏడాదిపాటు వేతనాలు అందుతాయి. ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు చెల్లించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌ను కలిసి వేడుకున్నాం. ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు చెప్పారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే బడ్జెట్ విడుదల చేయాలి.

# హరిత హననంపై సుప్రీం పరిశీలన

### కంచ గచ్చిబౌలికి కేంద్ర సాధికార కమిటీ

- చెట్లు నరికిన ప్రాంతంలో బృందం పర్యటన
- తమతో కలిసి పరిశీలించాలన్న విద్యార్థులు
- అభ్యర్థనకు అధికారుల అనుమతి నిరాకరణ
- ఉదయం నుంచి వరుస సమావేశాలతో బిజీ
- విద్యార్థులు, యూనివర్సిటీ జేఏసీ, రాజకీయ పార్టీలతో కమిటీ భేటీ.. నివేదికల స్వీకరణ
- ఎంసీహెచ్‌ఆర్డీలో విద్యార్థులతో సమావేశం
- సర్కారు దౌర్జన్యం, పోలీసుల అక్రమ కేసులపై పూసగుచ్చినట్టు వివరించిన విద్యార్థులు
- హరీశ్ నేతృత్వంలో 200 పేజీల డాక్యుమెంట్లు, ఫొటోలు అందించిన బీఆర్ఎస్ ప్రతినిధులు





సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : అరుదైన జీవవైవిధ్యానికి నిలయమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో జరిగిన విధ్వంసంపై సుప్రీం కోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ క్షేత్రస్థాయి అధ్యయనం మొదలుపెట్టింది. వర్సిటీ పరిధిలోని 400 ఎకరాల అటవీభూముల్లో చెట్లను నరికిన ప్రాంతానికి కమిటీ చైర్మన్ సిద్ధాంత్ దాస్ నేతృత్వంలో సభ్యులు చంద్రప్రకాశ్ గోయల్, సునీల్ లిమయే, చంద్రదత్, పర్యావరణ, అటవీశాఖ నిపుణులు, రాష్ట్ర స్థాయి అధికారులు, సైబరాబాద్ సీపీ మహంతితో కలిసి ఉదయం 10.30 గంటలకు చేరుకున్నారు. కమిటీ సభ్యులను అధికారులు, పోలీసులు వర్సిటీ ఈస్ట్ క్యాంపస్ వెనుక గేట్ నుంచి లోపలికి తీసుకొచ్చారు. ఐదు రోజుల పాటు కాంగ్రెస్ సర్కారు చెట్లను నరికి, చదును చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. చెట్లు నరికిన ప్రాంతాన్ని అధికారులకు చూపించేందుకు తమను అనుమతించాలని విద్యార్థులు కోరినా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే నెపంతో పోలీసులు అనుమతించలేదు. ఈస్ట్ క్యాంపస్ ప్రాంతంలో సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ సభ్యులు గంట పాటు కలియదిరిగారు. అనంతరం క్షేత్రస్థాయి సిబ్బంది, పర్యావరణ, అటవీ శాఖ అధికారులతో కలిసి యూనివర్సిటీ పరిధిలో ఉన్న మొత్తం భూముల విస్తీర్ణం, జీవవైవిధ్యం, పర్యావరణ పరిస్థితులు, వన్యప్రాణులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థి జేఏసీ నేతలు అక్కడ కలుస్తామని చెప్పగా వద్దన్నారు. జేఏసీతో నేతలతో మాట్లాడేందుకు తమకెలాంటి అభ్యంతరం లేదని, అయితే, జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్‌ఆర్డీ)లో మాట్లాడుతామని చెప్పారు.

దాష్టీకంపై పూసగుచ్చినట్టు..

హెచ్‌సీయూ జేఏసీ నుంచి ఐదుగురు విద్యార్థులు, ఏబీవీపీ నుంచి మరో ఐదుగురు విద్యార్థులతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. 400 ఎకరాల్లో కాంగ్రెస్ సర్కారు చేసిన విధ్వంసంపై గంట పాటు విద్యార్థుల నుంచి ఆరా తీశారు. వర్సిటీలో చెట్ల నరికివేత, జీవ వైవిధ్యం, పర్యావరణం వంటి అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలను, మౌఖిక, లిఖితపూర్వకంగా తీసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థి జేఏసీ బృందం కమిటీ ముందుకు పలు కీలక అంశాలను తీసుకొచ్చినట్టు తెలిసింది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడంతో పాటు చెట్లు నరికిన ప్రాంతంలో ఉన్న జీవజాలం గురించి అన్ని వివరాలతో నివేదిక రూపంలో అందించారు. అక్కడి చెట్లు, జంతువులు, అరుదైన జీవజాతుల ప్రాముఖ్యతపై వివరించినట్టు విద్యార్థులు తెలిపారు. తమ విన్నపాలను మెయిల్ రూపంలో అధికారికంగా అంజేయాలని కమిటీ సభ్యులు చెప్పినట్టు వివరించారు. తమతో కలిసి మరోసారి 400 ఎకరాల ప్రాంతంలో తిరిగేందుకు అవకాశం కల్పించేందుకు సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు. ప్రభుత్వం విధ్వంసం సృష్టించిన ప్రాంతంలో ఉన్న పీకాక్ లేక్, బఫెల్లో లేక్, మష్రూమ్ రాక్స్, జంతువులు, పక్షులను చూసేందుకు మళ్లీ పర్యటించాలని కోరినట్టు తెలిపారు.

హెచ్‌సీయూ పాలక మండలితో భేటీ

బీఆర్ఎస్ బృందంతో సమావేశం అనంతరం హెచ్‌సీయూ పాలక మండలితో సాధికార కమిటీ సమావేశమైంది. వీసీ, రిజిస్ట్రార్‌తో పాటు పలువురు హెచ్‌వోడీలు సమావేశంలో పాల్గొని వర్సిటీ తరఫున పలు సాక్ష్యాలను, కాగితాలను అందజేశారు. అక్కడ జీవజాలం ఉన్నదని, చెట్లు ఉన్నాయని స్పష్టంగా చెప్పారు. అనంతరం బీజేపీ ప్రతినిధుల బృందం కమిటీని కలిసింది. ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు మాట్లాడుతూ 150 ఎకరాల్లో రాత్రికిరాత్రే చెట్లను నరికివేశారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలతో సమావేశం తర్వాత కమిటీ సభ్యులు ప్రభుత్వ అధికారులతో భేటీ అయి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, సైబరాబాద్ సీపీ అవినాశ్ మోహంతి, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కీలక సమాచారం సేకరణ.. మరోసారి పర్యటన

క్షేత్రస్థాయి పర్యటనలో సాధికార కమిటీ కీలక సమాచారం సేకరించినట్టు తెలిసింది. జీవవైవిధ్యంపై కాంగ్రెస్ సర్కారు చేసిన దౌర్జన్యం, జీవావరణాన్ని దెబ్బతీసేలా వృక్ష సంపద, వన్యప్రాణులపై జరిగిన విధ్వంసం, విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం, బనాయించిన అక్రమ కేసులు వంటి విషయాలన్నీ సేకరించినట్టు సమాచారం. తొలి రోజు విద్యార్థులతో భేటీ కాగా నేడు పర్యావరణ, అటవీ శాఖ నిపుణులతో సమావేశమయ్యే అవకాశమున్నదని తెలిసింది. పలు దఫాల సమావేశాల తర్వాత నివేదికను సుప్రీంకోర్టుకు అందజేస్తామని కమిటీ సభ్యులు వివరించారు. గురువారం జరిపింది ప్రాథమిక విచారణ మాత్రమేనని, ఈ నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పిస్తామని, త్వరలోనే మరోసారి హెచ్‌సీయూలో తమ పర్యటన ఉంటుందని కమిటీ స్పష్టం చేసినట్టు సమాచారం.

డాక్యుమెంట్లు, ఫొటోలు అందించిన బీఆర్ఎస్

విద్యార్థులతో భేటీ అనంతరం మధ్యాహ్నం 2గంటలకు కమిటీ బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్ కృష్ణాకు చేరుకున్నది. అక్కడ కొద్దిసేపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో సభ్యులు మాట్లాడారు. అనంతరం మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రతినిధి బృందంతో సుమారు అరగంటకుపైగా కమిటీ భేటీ అయింది. హెచ్‌సీయూ భూములకు సంబంధించి, జరిగిన విధ్వంసం గురించి 200 పేజీల కీలక డాక్యుమెంట్లు, ఫొటోలను బీఆర్ఎస్ ప్రతినిధులు కమిటీకి అందించారు. అవి హెచ్‌సీయూ భూములేనని, అటవీ చట్టాల ప్రకారం అక్కడ చెట్లు నరకడం నేరమని, గతంలో ఈ తరహా వివాదాల్లో సుప్రీంకోర్టుతో పాటు పలు న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పు కాపీలను కూడా అందజేశారు.

పరిశీలనలో విద్యార్థులకు అనుమతి నిరాకరణ

కాంగ్రెస్ సర్కారు చెట్లు నరికిన ప్రాంతాన్ని కమిటీ సభ్యులకు తామే స్వయంగా చూపించేందుకు అనుమతివ్వాలని విద్యార్థులు కోరారు. తమకు కాంగ్రెస్ సర్కారు, పోలీసులపై నమ్మకం లేదని.. కమిటీ సభ్యులకు విధ్వంసం జరిగిన ప్రాంతం మొత్తాన్ని చూపించరని అనుమానం వ్యక్తంచేశారు. తమతో కలిసి మరోసారి యూనివర్సిటీలో కమిటీ పర్యటించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కాగా క్యాంపస్‌లో గంటకుపైగా గడిపిన కమిటీ సభ్యులు అక్కడి నుంచి నేరుగా మధ్యాహ్నం 12 గంటలకు ఎంసీహెచ్‌ఆర్డీకి చేరుకున్నారు. అక్కడ విద్యార్థులు, విద్యార్థి జేఏసీ ప్రతినిధులతో మాట్లాడారు.



## విద్యుత్ లేక 24 గంటలు దాటిన పట్టించుకోని విద్యుత్

సత్యమేవ జయదే గద్వాల్ /జోగులాంబ గద్వాల్ జోగులాంబ జిల్లా నది అగ్రహారంలో ఒక నివాసానికి 24 గంటలనుండి కరెంటు లేదని అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోని లైన్మెన్.

విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఆ కుటుంబ సభ్యులు.

నెల వచ్చిందంటే చాలు బిల్లు మాత్రం తప్పక చెల్లించాల్సిందే విద్యుత్ పొయ్యి 24 గంటలు కాస్తున్న మాత్రం విని వినట్టుగా వివరిస్తున్న ఏఈ మరియు లైన్మెన్..

సమర్థ అధికారులు ఇలాంటి లైన్మెన్ పై చర్యలు తీసుకొని వెంటనే మరమ్మతులు చేయించాలని వారు డిమాండ్ చేస్తున్నారు......

సత్యమేవ జయతే



# కేటీఆర్ అహంకారపు మాటలు మానుకోవాలి

## తెలంగాణ లో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే మెదక్ ఎంపి రఘునందన్ రావు





సత్యమేవ జయతే:మెదక్తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మూరుడని, బీజేపీని తెలంగాణ లో రానివ్వమని మాట్లాడే మాటలు సీఎం అహంకారానికి నిదర్శనమని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. రెండు ఎంపి లతో ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఉందన్న విషయం గుర్తేరుగాలన్నారు. శుక్రవారం మెదక్ లోని సాయిబాలాజీ గార్డెన్స్ లో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ లు చిన్న మైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్య లకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరై ఎంపి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ లు ఒక్కటేనని కేటీఆర్ మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం రుణాలిస్తే ఒక్కటైనట్లేనా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉండగా కేంద్రం ఎన్నో రుణాలు ఇచ్చిన విషయం మర్చిపోయి అహంకారపురితంగా కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు.తెలంగాణలో బిజెపి సీఎం కావడానికి మూడున్నర సంవత్సరాల సమయం ఉందని,ఆ దిశగా బిజెపి శ్రేణులు కష్టపడాలని ఎంపీ పిలుపునిచ్చారు.

తెలంగాణలో బీజేపీ ఎక్కడుందన్న సీఎం రేవంత్ రెడ్డికి రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలుచుకోవడమే నిదర్శనమన్నారు.దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.

బిజెపిని తెలంగాణలోకి రానివ్వమన్న రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి తమ సత్తా చూపెట్టామన్నారు.

పది ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ స్థలాలు అమ్మి నేడు భూములు ఎలా అమ్ముతారని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీని ఓపెన్ చేయిస్తానని మాట ఇచ్చి తప్పిందన్నారు. అదే తరహాలో కాంగ్రెస్ పార్టీ నిజాం సుగర్ ఫ్యాక్టరీల విషయంలో అనుసరిస్తుందని విమర్శించారు.. మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కు వేలాది ఎకరాల పేదల భూములు సేకరించి లాక్కున్నది టిఆర్ఎస్ పార్టీయే అన్నారు. అలాంటిది ఇప్పుడు కంచ గచ్చబౌలి భూముల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తారా అని కేటీఆర్, కెసిఆర్ లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అప్పులు తీసుకున్నామనే విషయాన్ని స్వయంగా అసెంబ్లీలోనే చెప్పాడని గుర్తు చేశారు. రాష్ట్రానికి అవసరం ఉంటే కేంద్రం రుణం ఇస్తుందని తెలిపారు. లోన్ల విషయంలో బి అర్ ఎస్ పార్టీ రాద్ధాంతం చేయవద్దు అన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి 33 కార్పొరేటర్లు ఉన్నప్పటికీ కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి ని పెట్టలేదన్నారు. ఎంఐఎంతో బీఆర్ఎస్ పార్టీ లోపాయకారి ఒప్పందం కుదుర్చుకొని సూట్ కేసులు తీసుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్లో ఎంఐఎంకు ధీటుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నాయకులను గెలిపించే బాధ్యత తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మోడీ కంకణ బద్దలై పనిచేస్తున్నారని పేర్కొన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడుతూ..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం ఎంపిలు, ఎమ్మెల్యేలు, బీజేపీ శ్రేణులు కృషి చేశారన్నారు.

రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపి రఘునందన్ రావు సహకారంతో ముందుకెళ్తామన్నారు.

టీచర్లు, గ్రాడ్యుయేట్స్ సమస్యలు ఉన్నాయి. వాటి సాధన కోసం కృషిచేస్తామన్నారు.

అభివృద్ధిలో కేంద్రం నిదులే ఎక్కువగా వస్తున్నాయి.

మన భవిష్యత్ తరాలకు మంచి విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మాపై ఉందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను మోసం చేస్తున్నాయన్నారు. బీజేపీని చూస్తే కాంగ్రెస్ కు వణుకు పుడుతోంది.పేదలకు ఇచ్చే బియ్యంలో మెజార్టీ వాటా కేంద్ర ప్రభుత్వానిదన్నారు.

ఉద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్, ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలం అయిందన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారన్నారు.

యూనివర్సిటీలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వలేదన్నారు. వడగండ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేశం గౌడ్ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాయిని ప్రసాద్ నాయకులు రాగి రాములు, ఎఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వెంటనే రద్దు చెయ్యాలి కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి..సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు





. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థల ప్రవేటికరణ ఆపాలి.స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చెయ్యాలి ట్రాన్స్ ఫోర్ట్ రోడ్ సెప్టి బిల్లు ను రద్దు చెయ్యాలి గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికుల మధ్యాహ్న కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని నేడు వికారాబాద్ సీఐటీయూ ఆఫీస్ లో సీఐటీయూ జిల్లా సదస్సు ఆర్ మహిపాల్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ వ్యవస్థపై దోపిడీ చేసేందుకు అధిక ధరలు పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచుతుంది.పెరిగిన ధర లకు అనుగుణంగా కనీస వేతనాలు 26వేలు పెంచాలి. 4లేబర్ కోర్డులను రద్దు చెయ్యాలి కేంద్రం బీజేపీ ప్రభుత్వం 16లక్షల కోట్ల రూపాయలు, కార్పొరేట్ ల బ్యాంకు అప్పులు మాఫీ చేసినారు. దేశంలో ఉన్న పేదలకు కార్మికులపై అధిక భారాలు వెస్తున్నారు. ప్రజల దగ్గర డబ్బులు దూసుకుని ఉన్నోడికి పెడుతున్నారు. రైతులకు గిట్టుబాటు లేక అనేకమంది రైతులు చనిపోయారు. ఈ పాలకులకు పట్టడం లేదు.దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది. హక్కులకోసం అడిగితే అక్రమ అరెస్టులు కేసులు పెడుతున్నారు. దేశ పాలకులు పార్లమెంటు లో ఎంపీ ల జీతాలు ఎవ్వరికి అడుగకుండా చేతులు లేపుకొని జీతాలు 3లక్షల రూపాయలు పెంచుకున్నారు అన్నిరకాల ఫ్రీ సౌకర్యాలు ఎంపీ లు చేసుకున్నారు. ఈ పాలకులు ఎవరికోసం పనిచేస్తున్నారు అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ విద్యా, వైద్యాము పెదోడికి కార్మికులకు అందకుండా దూరం చేస్తున్నారు. ఆహార భద్రతా లేకుండా పోయింది.అందుకే సీఐటీయూ అన్ని కార్మిక సంఘం ల ఆధ్వర్యంలో జరిగే మే 20న దేశవ్యపిత సమ్మె ను జయప్రదం చెయ్యాలనీ జిల్లా సదస్సు జరుగుతోంది.అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అన్ని రంగాల అధికారులకు సమ్మె నోటీసులు ఇవ్వాలి అందుకు సమ్మెకు సిద్ధము కావాలన్నారు. పోగొట్టుకుంది. రాబట్టుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి లు, ఆశ వర్కర్స్, గ్రామ పంచాయతీ, మున్సిపల్,ఆటో, భవన నిర్మాణ కార్మికులు, సీసీఐ యూనియన్ నాయకులు శరణప్పను అనంతయ్య మంగామ్మ,లక్ష్మీ, పవన్ నర్సింలు అంజయ్య వెంకట్ రాములు పాండు పద్మమ్మ ఉమాదేవి వెంకటయ్య అనంతయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలు బంకుల్లో పెరుగుతున్న మోసాలు.. ఈ చిట్కాలతో వాటికి చెక్..!

ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ సొంత వాహనాన్నివినియోగిస్తున్నారు. కారు లేదా ద్విచక్ర వాహనాలను తమ స్తోమత, అవసరాలను అనుగుణంగా ఎంపిక చేసుకుంటున్నారు. నేటి స్పీడ్ యుగంలో వేగంగా పనులు జరగాలన్నా, తొందరగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నా సొంత వాహనం చాలా అవసరం. అయితే వీటిలో నిత్యం ఇంధనాన్ని నింపుకోవాలి. దాని కోసం దగ్గరలోని పెట్రోలు బంకులకు వెళ్లడం సర్వసాధారణం. కానీ కొన్ని పెట్రోలు బంకుల్లో కస్టమర్లను మోసం చేసే వ్యూహాలను అమలు చేస్తారని, వాటి నుంచి అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెట్రోలు బంకులో ఇంధనం నింపుకొనే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం.

%కారు లేదా బైక్ లో పెట్రోలు నింపే ముందు, తర్వాత పంపుపై మీటర్ రీడింగ్ ను గమనించాలి. మీకు కొనుగోలు చేసిన ఇంధన పరిమాణం దానిలో చూపిన అంకెలతో సరిపోయిందో, లేదో చూసుకోండి. డిస్ ప్లే లో ముందుకు దూకినట్టు అనిపించినా, అస్తవ్యస్తంగా కనిపించినా వేరే పంపు కోసం అడగండి. అక్కడి స్టేషన్ సిబ్బందిని అప్రమత్తం చేయండి. నాణ్యమైన ఇంధనంతో మీ వాహనం మన్నిక, మైలేజీ బాగుంటాయి. తక్కువ నాణ్యత గల ఇంధనాన్ని వాడితే అనేక సమస్యలు వస్తాయి. వాహనం మైలేజీ తగ్గడం, ఇంజిన్ హార్డ్ గా మారడం, పరుగులో తేడా కనిపిస్తాయి. కాబట్టి నమ్మకమైన పెట్రోలు బంకుకు వెళ్లడం చాలా ముఖ్యం. సాధారణంగా పెట్రోలు ధర అన్ని చోట్లా ఒకేలా ఉంటుంది. కానీ చుట్టుపక్కల బంకుల కంటే తక్కువ ధరకు ఇంధనం అందిస్తుంటే అప్రమత్తంగా ఉండాలి. అది మిమ్మల్ని మోసం చేయడానికి చేసే ప్రయత్నం కావచ్చు. కాబట్టి ఎల్లప్పుడూ ధరలను గమనించాలి.

మీ వాహనంలో ఇంధనం నింపే సహాయకుడి చర్యలను గమనించాలి. అతడు పంపును తారుమారు చేయకూడదు, సరైన అనుమతి లేకుండా మీటర్ ను సర్దుబాటు చేయకూడదు. పెట్రోల్ బంకులో సహాయకుడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉంటే అప్రమత్తమవ్వాలి. పెట్రోలు బంకులో ఇంధనం కొట్టించుకున్న తర్వాత రశీదును తీసుకోవడం మర్చిపోవద్దు. కొలతల్లో వ్యత్యాసాలు, సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయడానికి రశీదు ఎంతో ఉపయోగపడుతుంది. బంకుల్లో మోసం జరుగుతున్నట్టు, అక్రమాలకు పాల్పడుతున్నట్టు గమనిస్తే వెంటనే స్టేషన్ నిర్వహణ, వినియోగదారుల రక్షణ సంస్థలకు నివేదించండి. వీలైనన్ని ఆధారాలు సమర్పించాలి.

పెట్రోలు బంకుల్లో సాధారణంగా జరిగే మోసాలపై అవగాహన పెంచుకోండి. అప్పుడే అప్రమత్తంగా ఉండటానికి అవకాశం కలుగుతుంది. మోసం జరిగితే వెంటనే ప్రశ్నించటానికి అవకాశం కలుగుతుంది. మీకు నమ్మకంగా ఉండే బంకుల్లోనే ఇంధనం కొనుగోలు చేయండి. కొన్ని బంకులు నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తాయి. అక్కడ మోసాలు జరిగే అవకాశం ఉండదు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి





సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ మండలం ఏప్రిల్ 11,శుక్రవారం : నర్సాపూర్ మండల కేంద్రంలోని రెడ్డి పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అనంతరం ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలవద్ద అన్ని సదుపాయాలను కల్పించాలని వరి ధాన్యం తూకం వేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పంటకు మద్దతు కల్పిస్తూ బోనస్ పూర్తిగా అందజేయాలని..అలాగే రైతు భరోసా చాలా మందిరైతులకు అందలేదని తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్,స్థానిక తాజా మాజీ సర్పంచ్ చెందాగౌని వెంకటేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్,మహేష్ గౌడ్ ,కురుమ నవీన్,శేకయ్య, ఎర్ల కనకయ్య,శేఖర్ గౌడ్, ప్రవీణ,మంగ ,మహేశ్వరి, అందూరి గణేష్ , మానయ్య, తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబినారాయణఖేడ్జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల పరిధిలోని పుల్కల్ గ్రామ ఆప్తులు పురుషోత్తం పాటిల్ కుమారుని యొక్క వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మెదక్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి, ఈశ్వరప్ప, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు .

## మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు ప్రతి ఒక్కరు పాటుపడాలి. బి ఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల అశోక్..



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పట్టణం లోజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్ లో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల విడిచి నివాళులర్పించిన నాయకులు

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవదాస్ గారు వికారాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ళ అశోక్ గారు, పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి గయాజ్, ఆర్ మల్లేశం, మోహన్, కేరెల్లి నరసింహ, వరుణ్ కిషోర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు





సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో శుక్ర వారం నాడు సామాజిక అసమానతలను రూపుమాపిన సంఘం సంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు వారి సోదరులు జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ముందుగా జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాల వేసి వారిని స్మరించుకొని నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమస్త సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త సామాజిక దర్శనీకుడు దేశానికి పూలే అందించిన సేవలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు వర్ణ వివక్షను తావు లేకుండా విద్య సమానత్వం ,ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి,బాటలు పడతాయని, మహాత్మాగాంధీ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది అని వారు అన్నారు
ఈ కార్యక్రమంలో వారితోపాటు దేవ రెడ్డి మాజీ సర్పంచ్,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి, రామకృష్ణ, మాణిక్యం, దత్తు గౌడ్ మాజీ ఎంపీటీసీలు,దీపక్ రెడ్డి యువ నాయకులు,శంకర్ ముదిరాజ్ ,నెహ్రూ నాయక్,కిషన్ నాయక్, గౌస్ చిస్తి,మారుతి,శంకర్ నాయక్, శుభన్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్,తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ నూతన ఉత్సాహాల కమిటీ అధ్యక్షుడు, దానం వల్ల వేణుగోపాల్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ మండలంలోని పిరంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ సంక్షేమ సంఘం నూతనముగా ఉత్సాహ కమిటీ ఎన్నుకోవడం జరిగింది . అధ్యక్షులు డి.వేణుగోపాలు, ఉపాధ్యక్షులు పూలపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బేకరీ జనార్ధన్, కార్యదర్శి పూలపల్లి అశోక్, కోశాధికారిగా పెద్దింటి ఆంజనేయులు, కార్యనిర్వాహక సభ్యులు మాసన్న గారి చంద్రయ్య, దయానంద్, ఎంకమ్మ గారి అంజయ్య, మాసన్న గారి బాబు, బేకర్ బిక్షపతి, ఫిరంగి బుచ్చయ్య, పెద్దింటి యాదయ్య, ఎంకమ్మ గారి శ్రీనివాస్, కొండాపూర్ రవీందర్, పుల్లపల్లి రాజు, ఎంకమ్మ గారి అజయ్, పెద్దింటి కుమార్, ఫిరంగి విజయ్ కుమార్, పెద్దింటి మధుకర్, పెట్టింటి వరప్రసాద్, వంకరగాళ్ల బందయ్య, పెద్దింటి తొంట బందయ్య తదిరులు పాల్గొన్నారు.

## : జగిత్యాల లో మరో అవినీతి చేప



సత్యమేవ జయతే -జగిత్యాలఎసిబి అధికారుల దాడుల తో ఒక్కసారిగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉద్యోగులు హడాలెత్తి పోయారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ట్రెజరరీ సెక్షన్లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రఘు 7000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.
అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి తనకు ట్రెజరీ తరపున మంజూరైన డబ్బుల లావాదేవీల్లో ప్రతిఫలంగా ఉద్యోగి లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.
రంగంలోకి దిగిన ఏసిబి అధికారులు ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రఘును లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డట్లు అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# అత్వెల్లి గ్రామం లో సమస్యలు పరిష్కారంచేయాలి

### సిపిఎం జిల్లా నాయకులు...

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మండలం అతేల్లి గ్రామంలొ ఉన్న దళిత కాలనీ మోరీలు డ్రైనేజీ అస్తవ్యస్తంగాఉంది. అంగన్వాడి సెంటర్ చుట్టునురుగు నీరు పిచ్చి మొక్కలు అధికం పట్టించుకొని అధికారులు వికారాబాద్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అతేల్లి గ్రామంలో మురుగునీరు డ్రైనేజీ వ్యవస్థ దోమల ఈగలతో గ్రామస్తులు జీవిస్తున్నారు.అంగన్వాడిభవనం చుట్టూ మురుగునీరు చెత్తాచెదరం ఈగలు దోమలు అధికం.మురుగు నీరు ఎక్కడికక్కడ జమ. పట్టించుకోని పంచాయతీ సిబ్బంది వెంటనే అతేల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల సర్వే నిర్వహించడం జరుగుతోంది ఈ సందర్భంగా వికారాబాద్ మండల పరిధిలోని అతేల్లి గ్రామంలో సర్వే నిర్వహిస్తూ గ్రామ ప్రజలతో ముచ్చటించడం జరిగింది గ్రామంలో మొరుగునీరు చెత్తాచెదరం ఇండ్ల చుట్టూ పందులు ఈగలు మధ్యలో మా బ్రతుకులు విలజిస్తున్నాం అన్నారు తాగడానికి మంచినీళ్ళు సక్రమంగా రావడం లేదు అసలు రావడం లేదు అధికారులు పట్టించుకోవడం లేదు స్మశాన వాటిక చుట్టుపహారి గోడ లైట్లు వాటర్ లేదు. సిసి రోడ్లు కరువైనాయి వీధులైన సక్రమంగా లేవు. ప్రభుత్వం 6 గ్యారెంటీలు అమలు చేయడం లేదు గ్రామంలో కమ్యూనిటీ హాలు వెంటనే ఏర్పాటు చేయాలి వీధిలైట్లు మోరియలు డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలి అధికారుల నిరంతర



పర్యవేక్షణ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పై సమస్యలు పరిష్కరించు ఆందోళన చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నవీన్ కుమార్, సత్యనారాయణ గ్రామస్తులు స్వామి దాసు సంగయ్య లక్ష్మణ్ నర్సింలు మల్లయ్య నరసింహులు బాబు రాజేష్ గోపాల్ శ్రీనివాస్ అనంత రాములు గ్రామస్తులు పాల్గొన్నారు

# ముక్కు నుంచి రక్తం కారుతుందా.. అయితే కారణాలు ఇవే.. ఏం చేయాలంటే..?

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
కొందరికి అప్పుడప్పుడు ముక్కు నుంచి రక్తం కారుతుంది. ఎలాంటి దెబ్బ తగలకపోయినా, అనారోగ్య సమస్యలు లేకపోయినా కొందరికి ఉన్నట్లుండి సడెన్‌గా ముక్కు నుంచి రక్తం వస్తుంది. ఈ అనుభవాన్ని చాలా మంది ఎదుర్కొనే ఉంటారు. అయితే ముక్కు నుంచి రక్తం కారడం అన్నది వృద్ధుల్లో సహజమే. కానీ యుక్త వయస్సులో ఉన్నవారికి ఇలా జరుగుతుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే అని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుక్త వయస్సులో ఉన్నవారికి పలు కారణాల వల్ల ఈ సమస్య వస్తుందని అంటున్నారు. బాగా గట్టిగా ముక్కును రుద్దితే అందులో ఉండే రక్త నాళాలపై అధికంగా ఒత్తిడి పడి అప్పుడు ముక్కు నుంచి రక్తం కారే అవకాశం ఉంటుంది. అలాగే కొందరు ముక్కులో పుల్లలు లేదా పదునైన వస్తువులను పెట్టి తిప్పుతారు. ఇలాంటి చర్యలు అప్పటికప్పుడు ప్రభావం చూపించకపోవచ్చు. కానీ ముక్కులో ఉండే రక్త నాళాలకు తగిలితే మాత్రం అక్కడి నుంచి రక్త స్రావం అవుతుంది.

కారణాలు ఇవి..

ఊపిరితిత్తులు లేదా ఇతర శ్వాసకోశ సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు ఉన్నా కూడా ఇలా కొందరికి ముక్కు నుంచి రక్తం కారుతుంది. సైనస్ ఉండడం, యాక్సిడెంట్ల కారణంగా దెబ్బలు బలంగా తగలడం, వాతావరణంలో ఉండే కాలుష్య కారకాలు, ఫుడ్ అలర్జీల బారిన పడడం, శరీరంలో వేడి అధికంగా ఉండడం, ముక్కులో తరచూ పొడి వాతావరణం ఏర్పడడం, దీర్ఘకాలంగా ముక్కు దిబ్బడతో బాధపడుతుండడం, హైబీపీ, మద్యం అధికంగా సేవించడం, రక్తాన్ని



పలుచగా చేసే మందులను వాడడం, పలు రకాల కెమికల్స్, కొకెయిన్ తీసుకోవడం వంటి కారణాల వల్ల కొందరికి అప్పుడప్పుడు ముక్కులో నుంచి రక్తం కారుతుంది.

ఈ జాగ్రత్తలు పాటించాలి..

అయితే చాలా మందికి ఈ సమస్య ఒకటి రెండు సార్లకు మించి రాదు. అలాంటప్పుడు పలు ఇంటి చిట్కాలను పాటిస్తే సరిపోతుంది. ఇందుకు పెద్దగా కంగారు పడాల్సిన పనిలేదు. ముక్కు నుంచి రక్తం కారుతుంటే పలు ఇంటి చిట్కాలు చక్కగా పనిచేస్తాయి. ఈ సమస్య ఎదురైనప్పుడు పటిక బెల్లాన్ని కొంత తీసుకుని నీటిలో కలిపి తాగాలి. దీంతో వెంటనే ముక్కు నుంచి రక్తం కారడం తగ్గుతుంది. ముక్కు నుంచి రక్తం కారుతున్నప్పుడు చాలా మంది ముక్కును పైకి ఎత్తుతారు. దీంతో రక్తం కారడం తగ్గుతుందని అనుకుంటారు. కానీ ఇలా చేయడం వల్ల ఈ రక్తం శ్వాస వ్యవస్థలో చేరే ప్రమాదం ఉంటుంది. కనుక ముక్కు నుంచి రక్తం కారే సమయంలో ముక్కును కిందకు వంచాలి. కారినంత రక్తాన్ని కారనివ్వాలి. మరీ ధారాళంగా కారితే ప్రమాదం. కనుక అలాంటి స్థితిలో వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

నిర్లక్ష్యం వహించకూడదు..

ముక్కు నుంచి రక్తం కారుతున్నప్పుడు దాన్ని ఒత్తి పట్టుకోకూడదు. ఎలాంటి ఒత్తిడిని ముక్కుపై కలిగించకూడదు. అలాగే ముక్కుతో కాకుండా నోటితో శ్వాస తీసుకోవాలి. రక్తం కారడం ఆగిన తరువాత మళ్లీ ముక్కుతో శ్వాస తీసుకోవాలి. ముక్కుపై చల్లని ప్యాక్‌ను ఉంచాలి. దీంతో రక్తం కారడం తగ్గుతుంది. కొందరికి గదిలో వాతావరణం పొడిగా అవడం వల్ల ముక్కులో అలర్జీ వచ్చి రక్తం కారుతుంది. అలాంటప్పుడు హ్యుమిడిఫైర్‌ను వాడితే ఫలితం ఉంటుంది. మెడికల్ షాపుల్లో ఓవర్ ది కౌంటర్ నాసల్ డ్రాప్స్ లభిస్తాయి. వాటిని తెచ్చి వాడుకోవచ్చు. ఈ విధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అయితే మీకు గనక తరచూ ముక్కు నుంచి రక్తం కారుతుంటే కచ్చితంగా డాక్టర్‌ను కలవాలి. అది గుండె సంబంధ సమస్య లేదా క్యాన్సర్ అయి ఉండే అవకాశాలు ఉంటాయి. కనుక అలాంటి స్థితిలో నిర్లక్ష్యం వహించకూడదు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# లింగమయ్య జాతర ప్రారంభం.. శివనామ స్మరణతో మారుమోగుతున్న నల్లమల అడవులు



సత్యమేవ జయతే – అచ్చంపేట

అచ్చంపేట : దట్టమైన అడవితో నిండి ఉండే నల్లమల అడవులు శివనామ స్మరణతో మారుమోగాయి. మూడు రోజులపాటు కొనసాగే సలేశ్వరం లింగమయ్య జాతర శుక్రవారం నుంచి ప్రారంభమయ్యింది. జాతరకు వేలాది సంఖ్యలో భక్తులు వివిధ మార్గాల్లో ఆలయానికి చేరుకుంటున్నారు.

ముఖ్యంగా చైత్ర పౌర్ణమి సందర్భంగా నిర్వహించే జాతరను కనులార చూసేందుకు అడవిగుండా ఓం లింగేశ్వరాయ నమ అంటూ శివనామ స్మరణ తో పాదయాత్ర చేస్తూ స్వామివారి సన్నిధికి చేరుకుంటున్నారు. అడవి దారులలో గుట్టలు, లోయలు లెక్కచేయకుండా కాలి నడకన స్వామివారి దర్శనార్థం తరలివస్తున్నారు. మన్ననూర్, ఫరహాబాద్, పుల్లాయపల్లి, రాంపూర్, మార్గాలుగా ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలతో రహదారులు కిక్కిరిసిపోయాయి. శనివారం చైత్ర పౌర్ణమి రోజున భక్తుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముంది. ఎండను లెక్కచేయకుండా వస్తున్న భక్తుల కోసం అన్నదాన శిబిరాలు, చలివేంద్రాలను స్థానికులు ఏర్పాటు చేశారు.

పోలీసుల భద్రత, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, ఆలయ నిర్వహణ కమిటీ, వాలంటీర్ల నిఘా మధ్య జాతర కొనసాగుతుంది. వాహనాల పెరగడంతో మన్ననూర్ చెక్‌పోస్ట్ , ఫరాహాబాద్ చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్ జామ్ కొనసాగుతున్నది. జాతరలో చెంచులు సంప్రదాయ పూజారులుగా వ్యవహరిస్తున్నారు. మరో మార్గమైన లింగాల, అప్పాయిపల్లి మీదుగా భక్తులు కాలినడకన స్వామి వారి సన్నిధికి చేరుకుంటున్నారు.ఈ ఉత్సవాలు ఆదివారం సాయంత్రం 6 గంటలకు ముగుస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు.

మొకాల కుర్వ వరకు వాహన ప్రయాణం..

ఫరహాబాద్, రాంపూర్ మీదుగా మొకాలకుర్వ వరకు వాహనాల్లో వెళ్లి అక్కడి నుంచి 8 కిలోమీటర్లు కాలినడకన ఎత్తైన గుట్టలు, రాళ్ల మధ్య అష్టకష్టాలు పడుతూ గాడిదదొనవాగు దాటి లింగమయ్య ఆలయానికి భక్తులు చేరుకుంటారు.

భక్తులకు ఆకలి తీరుస్తున్న అన్నదానకేంద్రాలు..





లక్షల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు మొకాలకుర్వ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కేంద్రాలు ఆకలితీరుస్తున్నాయి. నాగర్ కర్నూలుకు చెందిన శ్రీనివాస ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 37 సంవత్సరాలుగా అన్నదానం కొనసాగిస్తున్నారు. జాతరకు తరలివచ్చే భక్తులకు మూడు పూటలు అన్నదానం వితరణ ఉంటుందని నిర్వహకులు తెలిపారు. మరికొన్నిఅన్నదాన భక్తుల ఆకలిని తీరుస్తున్నాయి.

ఫరహాబాద్ వద్ద టోల్ ఛార్జీలు

సలేశ్వరం వెళ్లే వాహనాలకు ఫరాహాబాద్ వద్ద అటవిశాఖ టోల్‌చార్జీలు వసూలు చేస్తున్నారు. కారు, జీపు రూ.500, ట్రాక్టర్, ఆటో రూ.300, లారీ, బస్సు, డీసీఎం రూ.1000, ద్విచక్ర వాహనాలకు రూ.100 చొప్పున వసూలు చేస్తున్నారు.

## బేకరీలలోని హెూటల్ ను తనిఖీ చేసిన వికారాబాద్ మున్సిపల్ సిబ్బంది..





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్క్యులర్ తేదీ 26.03.2025 ప్రకారం వికారాబాద్ పట్టణంలోని పలు హెూటల్స్, బేకరీలలోని తిను బండరాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆహారం కల్తీ జరిగితే సహించేది లేదని,కల్తీ ఆహారం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వికారాబాద్ పట్టణంలోని మై ఫ్రెండ్సు హెూటల్ నుండి రూ.1000/- క్లాసిక్ ఫాస్ట్ ఫుడ్ నుండి 500/- పాపులర్ బెకారీ నుండి 1000/- శ్రి బాలాజి ఫుడ్ ప్రోడక్ట్స్ కు 500/-, ఓల్డు బాలాజీ తారాచంద్ కు 500/- గాయత్రి బేకరీ 2000/- ఓం బాలాజీ స్వీట్ హౌస్ 1000/- , డైమండ్ హెూటల్ 500/- మొత్తం రూ.7,000/- జరిమానా విధించడం జరిగిందని అన్నారు. మంచి ఆయిల్ వాడి వంటలు వండాలని,ప్రమాదకరమైన ఫుడ్ కలర్స్ వాడొద్దని ఐఎస్ఐ ముద్ర ఉన్న వాటర్ బాటిల్స్ మాత్రమే హెూటల్స్ లో అమ్మాలని సూచించడం జరిగిందన్నారు.ఎవ్వరు కూడా ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని,అమ్మవద్దని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, ఏసుదాసు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్లు శంకర్,వినోద్ కుమార్,చిన్నయ్య,రాజు,ఆశయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

### మహనీయుల యాది మహెూన్నత స్ఫూర్తి



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : భారతదేశ సర్వతోముఖ అభివృద్ధికి తమ జీవితాన్ని ధారపోసిన మహనీయులు స్ఫూర్తితో విద్యార్థులు ముందుడగు వేయాలని కేంద్రసాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ పసునూరి రవీందర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'మహనీయుల స్మరణలో ' కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ మహాత్మా పూలే , డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్క ర్ ,జగజ్జీవన్ రామ్ లు జీవితంలో అనేక కష్ట నష్టాలు భరించి జాతి లో విజ్ఞాన దీపాన్ని వెలిగించారని చెప్పారు. అణగారిన మహిళల విద్యతోనే సామాజిక ప్రగతి వేగవంతమవుతుందని గ్రహించి అందుకోసం ఎన్నో పాఠశాలలు స్థాపించిన జ్యోతి రావు పూలే సావిత్రీ బాయి పూలే సామాజిక వైతాళికులని కొనియాడారు. ఉన్నత వర్గాల మహిళల సమస్యల కోసం కూడా వారు రాజీ లేని పోరాటం చేశారని రవీందర్ అన్నారు. స్వరాజ్య భారత పాలనా వ్యవస్థకు అంబేద్కర్ తన అసమాన జ్ఞానంతో బాటలు వేశాడని అన్నారు. తన కుంబసభ్యుల ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా అణగారిన వర్గాల ప్రజల విముక్తి కోసం అంబేద్కర్ నిరంతరం పాటు బడ్డాడని
ఆయన విశ్లేషించారు. ప్రపంచ విజ్ఞానవేత్తల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడని, దళిత బహుజనుల్లో విద్యా వ్యాప్తికి విశేషంగా కృషి చేశాడని రవీందర్ అన్నారు.మానవహక్కుల సముపార్జనకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన ప్రతినిత్యం పరితపించి సమ గ్రమైన
రాజ్యాంగాన్ని దేశానికందించిన మహనీయుడు అంబేద్కర్ అని రవీందర్ అన్నారు. సామాజిక మద్య మాల ప్రభావం వల్ల ఆకారంగా
విద్యార్థులు చెడు వ్యసనాలకు లో లోనుకాకుండా బౌద్ధం లోని నైతిక విలువలను జీవితంలో ఆచరించాలని అన్నారు. బాబూ జగజ్జీవన్ రామ్ దళిత బహుజనుల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు తీసుకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రానికి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి శాంతి, డాక్టర్ శంకర్ ,డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ కె భాస్కర్, డా శ్రీనివాస్, డా తిరుపతి ,డాక్టర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి పసునూరి రవీందర్ ను సామాజిక శాస్త్ర అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### రెస్టారెంట్ ను ప్రారంభించిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ లోని శివారెడ్డిపేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రిఫలే క్లబ్ రెస్టారెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలొ నాయకులు రెడ్యానాయక్, మురళి, మధుకర్, దోమ. శ్రీధర్, భజ్జు శ్రీధర్, అసిఫ్,శ్రీనివాస్ ముదిరాజ్, బక్క యాదగిరి, జంగయ్య,తదితరులు పాల్గొన్నారురెస్టారెంట్ ను ప్రారంభించిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ లోని శివారెడ్డిపేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రిఫలే క్లబ్ రెస్టారెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలొ నాయకులు రెడ్యానాయక్, మురళి, మధుకర్, దోమ. శ్రీధర్, భజ్జు శ్రీధర్, అసిఫ్,శ్రీనివాస్ ముదిరాజ్, బక్క యాదగిరి, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు

# సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవాలు

సత్యమేవ జయతే - ములుగు ములుగు : ప్రభుత్వం అధికారికంగా బీసీ సంక్షేమ భవనంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి గారి అధ్యక్షతన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే చరిత్ర భారతదేశంలో గర్వించదగా మహనీయులలో మహాత్మ జ్యోతిబాపూలే ఒక్కరూ అని వారు అన్నారు బానిసత్వం కంటే హీనంగా చూడబడుతున్న అణగారిన ప్రజలను చైతన్యపరిచినారు అని వారు అన్నారు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు జ్యోతి ప్రజ్వలన అదనపు కలెక్టర్ గారు చేతుల మీదుగా జ్యోతి ప్రద్వజలను చేయడం జరిగింది కళాకారులచే మహాత్మ జ్యోతి బా పూలే పాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి సాంస్కృతిక కళాకారులు పాడిన పాటలు సభికులను ఆకర్షించుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే 1848లోనే అంటరానితనం కూడదని చెప్పాడు మహాత్మ జ్యోతిబాపూలే పూణేకు దగ్గరలో ఉన్న కావా డి గ్రామంలో బీసీ లోని మాలి కులమునకు చెందిన గోవిందు చిమ్య మాయి దంపతులకు రెండవ సంతానంగా 11 తారీకు నాలుగవ నెల 1827 వ సంవత్సరంలో జన్మించినారు అని ముంజల అన్నారు ఈ మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడిన వారు ఎస్సీ కార్పొరేషన్ ఈడి జిల్లా అధికారి తుల రవి గారు కూడా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడినారు ఈ కార్యక్రమంలో పాల్గొని




మాట్లాడిన ఉద్యమ సామాజిక మార్పు కోరి నాయకులు బీసీ రాష్ట్ర కమిటీ నాయకులు జంపాల రవీందర్ రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగపాణి తెలంగాణ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గొల్ల గట్టు సంజీవ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చంటి భద్రయ్య ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఇరుగు పైడి మాదిగ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నెంబర్ జన్ను రవి పిఎసిఎస్ చైర్మన్ చిక్కుడు రాములు నంగారా బేరి నాయకులు రాహుల్ నాయక్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నెమలి నరసయ్య మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు శ్యామ్ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు వావిలాల స్వామి కళాకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న అంబేద్కర్ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు నక్క బిక్షపతి మరాఠీ రవీందర్ కార్తీక్ సామాజిక ఉద్యమకారుడు రుంటాల బిక్షపతి ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్ సాంస్కృతిక కళా రంగ నాయకులు సాగర్ రేలా విజయ్ రాగుల శంకర్ మార్త రవి అమ్మ పాట తిరుపతి రహీముద్దీన్ తదితర కళాకారులు పాటలు పాడినారు.

# మహనీయుల యాది మహెూన్నత స్ఫూర్తి

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : భారతదేశ సర్వతోముఖ అభివృద్ధికి తమ జీవితాన్ని ధారపోసిన మహనీయులు స్ఫూర్తితో విద్యార్థులు ముందుడగు వేయాలని కేంద్రసాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ పసునూరి రవీందర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'మహనీయుల స్మరణలో ' కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ మహాత్మా పూలే , డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్క ర్ ,జగజ్జీవన్ రామ్ లు జీవితంలో అనేక కష్ట నష్టాలు భరించి జాతి లో విజ్ఞాన దీపాన్ని వెలిగించారని చెప్పారు. అణగారిన మహిళల విద్యతోనే సామాజిక ప్రగతి వేగవంతమవుతుందని గ్రహించి అందుకోసం ఎన్నో పాఠశాలలు స్థాపించిన జ్యోతి రావు పూలే సావిత్రీ బాయి పూలే సామాజిక వైతాళికులని కొనియాడారు. ఉన్నత వర్గాల మహిళల సమస్యల కోసం కూడా వారు రాజీ లేని పోరాటం చేశారని రవీందర్ అన్నారు. స్వరాజ్య భారత పాలనా వ్యవస్థకు అంబేద్కర్ తన అసమాన జ్ఞానంతో బాటలు వేశాడని అన్నారు. తన కుంబసభ్యుల ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా అణగారిన వర్గాల ప్రజల విముక్తి కోసం అంబేద్కర్ నిరంతరం పాటు బడ్డాడని
ఆయన విశ్లేషించారు. ప్రపంచ విజ్ఞానవేత్తల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడని, దళిత బహుజనుల్లో విద్యా వ్యాప్తికి విశేషంగా కృషి చేశాడని రవీందర్ అన్నారు.మానవహక్కుల సముపార్జనకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన ప్రతినిత్యం పరితపించి సమ గ్రమైన
రాజ్యాంగాన్ని దేశానికందించిన మహనీయుడు అంబేద్కర్ అని





రవీందర్ అన్నారు. సామాజిక మద్య మాల ప్రభావం వల్ల ఆకారంగా
విద్యార్థులు చెడు వ్యసనాలకు లో లోనుకాకుండా బౌద్ధం లోని నైతిక విలువలను జీవితంలో ఆచరించాలని అన్నారు. బాబూ జగజ్జీవన్ రామ్ దళిత బహుజనుల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు తీసుకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రానికి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి శాంతి, డాక్టర్ శంకర్ ,డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ కె భాస్కర్, డా శ్రీనివాస్, డా తిరుపతి ,డాక్టర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి పసునూరి రవీందర్ ను సామాజిక శాస్త్ర అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి....

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. శుక్రవారం కలెక్టరేటలోని కాన్ఫరెన్సు హాలు నందు ఎక్సైజ్, విద్యాశాఖ, జిల్లా సంక్షేమ, వ్యవసాయ, పోలీస్ వివిధ శాఖల అధికారులతో మాదకద్రవ్య నిర్మూలనపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ , ఎస్ పి మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో, వసతి గృహాల్లో మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామాలలో పర్యటించే క్రమంలో మహిళా స్వయం సంఘాలు, అంగన్వాడి టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలపై అవగాహన చేపట్టాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాల నివారణలో
భాగంగా వ్యవసాయ పొలాల్లో గంజాయి పండించడంపై




దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.
జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలని ఆయన తెలిపారు . ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలలో గంజాయి విక్రయదారులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని అడ్డుకునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకోవాలని ఆయన సూచించారు.
రోడ్డు భద్రత పై మాట్లాడుతూ
వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడం, విద్యార్థులకు చిన్నప్పటి నుండే రోడ్డు భద్రత పై అవగాహనా కలిగించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించటం అందరి బాధ్యత అని, అప్పుడే ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చని తెలిపారు.
ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్,ఎ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ గౌడ్ , వ్యవసాయా అధికారి మోహన్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డివైఎస్ఓ హనుమంతరావు, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్ టీ ఓ వెంకట్ రెడ్డి, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి శంకర్ నాయక్, డి పి ఓ జయసుధ, మున్సిపల్ కమీషనర్ లు,తదితరులు పాల్గొన్నారు.

## ఆలుగడ్డలను ఈ విధంగా మాత్రం తినకండి..

ఆలుగడ్డలను ఈ విధంగా మాత్రం తినకండి.. లాభం కలగదు సరికదా, తీవ్రంగా నష్టం ఉంటుంది.. సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు ఆలుగడ్డలను సహజంగానే చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. వీటితో వేపుడు చేస్తే ఎంతో రుచిగా ఉంటుంది. అలాగే కుర్మా, టమాటా కూర కూడా చేసి తినవచ్చు. ఆలుతో చిప్స్‌ను కూడా తయారు చేసి తింటారు. ఇవి కూడా ఎంతో రుచిగా ఉంటాయి. కానీ ఆలును వేపుళ్లు, చిప్స్ లాంటి రూపంలో తింటే మనకు జరిగే మేలు ఏమీ ఉండదు. కానీ నష్టం మాత్రం అధికంగా ఉంటుంది. అదే ఆలుగడ్డలను ఉడకబెట్టి లేదా కూరగా చేసి తింటేనే మనకు లాభం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆలుగడ్డల్లో మన శరీరానికి కావల్సిన పలు ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఆలుగడ్డల్లో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. కనుక ఇవి మనకు శక్తిని అందిస్తాయి. ఒక మీడియం సైజు ఆలుగడ్డలో సుమారుగా 26 గ్రాముల మేర పిండి పదార్థాలు ఉ ం ట ా ం ٫ ٫ .

క్యాన్సర్ రాకుండా..

ఆలుగడ్డను పిండి పదార్థాలకు మంచి నెలవుగా చెప్పవచ్చు. ఇది శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తుంది. కానీ అధికంగా తింటే మాత్రం బరువు పెరిగే అవకాశం ఉంటుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారికి కావల్సిన శక్తిని ఆలుగడ్డలు అందిస్తాయి. కనుక వారు రోజూ వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది. అలాగే ఆలుగడ్డలో ఉండే పలు సమ్మేళనాలు పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా రక్షిస్తాయి. పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆలుగడ్డలను మోతాదులో తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ట్రై గ్లిజరైడ్స్ స్థాయిలను నియంత్రణలో ఉంచవచ్చు. ఆలుగడ్డలను ఎల్లప్పుడూ ఉడకబెట్టి మాత్రమే తినాలి. వేయించి లేదా పచ్చిగా తినకూడదు. ఇవి సరిగ్గా జీర్ణం కావు.

పోషకాలు అధికంగా..

150 గ్రాముల మేర ఆలుగడ్డలను తింటే 27 మిల్లీగ్రాముల విటమిన్ సి లభిస్తుంది. మనకు రోజుకు కావల్సిన విటమిన్ సి లో ఇది 45 శాతం. అలాగే 630 మిల్లీగ్రాముల మేర పొటాషియం, 0.2 మిల్లీగ్రాముల విటమిన్ బి6, స్వల్ప మోతాదులో థయామిన్, రైబోఫ్లేవిన్, ఫోలేట్, నియాసిన్, మెగ్నిషియం, ఐరన్, జింక్ తదితర పోషకాలు వీటి ద్వారా లభిస్తాయి. ఆలుగడ్డలను పైన పొట్టుతో తింటే మేలు. చాలా మంది పొట్టు తీసేసి తింటారు. దీని వల్ల అనేక పోషకాలను, ముఖ్యంగా ఫైబర్‌ను కోల్పోవాల్సి వస్తుంది. ఆలుగడ్డలను బాగా కడిగి తొక్కతో సహా ఉడకబెట్టి తింటే మేలు జరుగుతుంది. ఆలుగడ్డల్లో కార్టినాయిడ్స్, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయి.

అందానికి కూడా..

ఆలుగడ్డలు కేవలం ఆరోగ్య ప్రయోజనాలు అందించడమే కాదు, అందానికి కూడా పనిచేస్తాయి. ఆలుగడ్డలను గుజ్జుగా చేసి ముఖానికి ఫేస్ ప్యాక్‌లా ఉపయోగించవచ్చు. దాన్నే జుట్టుకు రాసి హెయిర్ ప్యాక్‌లా వాడవచ్చు. దీంతో చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. అలాగే జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. ఆలుగడ్డలను కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి అనంతరం వాటిని తీసి చక్రాల్లా అడ్డంగా కట్ చేయాలి. ఆ ముక్కలను కళ్లపై 15 నిమిషాల పాటు పెట్టుకోవాలి. తరచూ ఇలా చేస్తుంటే కళ్ల కింద ఉండే డార్క్ సర్కిల్స్ మాయం అవుతాయి. ఆలుగడ్డల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వ్యాధులు రాకుండా రక్షిస్తుంది. వీటిల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరిచి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆలుగడ్డలు ఆరోగ్యానికి ప్రయోజనకరమే అయినప్పటికీ వీటిని అధికంగా తినకూడదు. అధిక బరువు ఉన్నవారు, డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు వీటిని తినాలి. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఎడిటోరియల్

### స్ఫూర్తిదాతలకే స్ఫూర్తి

దేశ పురోభివృద్ధికి ప్రతిబంధకాలు అయిన అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు, నిచ్చెనమెట్ల కులవ్యవస్థ రూపుమాపడానికి, అసమానతలు లేని సమాజాన్ని రెండు వందల సంవత్సరాల కిందట కాంక్షించిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు ఫూలే. ఆయన భారత స్ఫూర్తిదాతలకే స్ఫూర్తిగా నిలిచారు. భారతదేశ చరిత్రలోని సంక్లిష్టమైన వస్త్రధారణలో జ్యోతిరావు ఫూలే అంత నిబద్ధతతో దృఢంగా నిలబడే వ్యక్తులు చాలా తక్కువ. 1827లో మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని కట్గున్‌లో జన్మించిన ఫూలే సామాజిక న్యాయం, విద్య, సమానత్వంకోసం చివరి దాకా పోరాడి నిర్భయమైన ఛాంపియన్‌గా నిలిచారు. అణగారిన మాలి (తోటమాలి) సమాజం నుండి ఉద్భవించిన ఫూలే సామాజిక న్యాయం, విద్య, సామాజిక సమగ్రత, సమానత్వం, స్త్రీ విద్య కోసం పోరాడి ఎందరో మహానుభావులకు స్ఫూర్తిగా నిలిచారు. సమాజంలో కులవిభజనలు, లింగ వివక్ష లోతుగా పాతుకుపోయిన సమయంలో ఫూలే భిన్నమైన భారతదేశం కోసం ఊహించుకోవడానికి, పోరాడటానికి ధైర్యం చేశాడు. ఆ రోజుల్లో గౌరవం హక్కులు కొద్ది మందికి కొన్ని వర్ణాలకు మాత్రమే కేటాయించబడింది. భారతదేశంలో ప్రజలందరూ ఒక్కటే అనే సమభావన కలిగించి వారి హక్కులకోసం ఉద్యమించిన వేగుచుక్క ఫూలే. ఫూలే ప్రారంభ విద్య మరాఠీ పాఠశాలలో తరువాత పుణెలోని ఒక క్రైస్తవ మిషన్ పాఠశాలలో అతనికాలంలో వివక్ష వాస్తవంలోకి ఒక మార్గాన్ని ఇచ్చింది. అతని మేల్కొలుపు ముందుగానే వచ్చింది. 1848 నాటికి దిగువ కులాలకు చెందిన బాలికలకోసం ఒక పాఠశాలను స్థాపించడం ద్వారా సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించారు. ఇది కఠినమైన కులం, లింగ నిబంధనలచే పరిపాలించబడే సమాజంలో రాడికల్‌గా పరిగణించబడుతుంది. విద్య అనేది విస్తృత సంస్కరణవాద దృక్పథానికి ప్రారంభం మాత్రమే అని ఫూలే గ్రహించారు.

1873లో ఆయన సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం) ను స్థాపించారు. ఇది కులవ్యవస్థను నిర్మూలించడానికి, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్న సంస్థ. సమాజం శూద్రులు, అతి-శూద్రులకు ఒక వేదికను ఇచ్చింది. చాలా కాలంగా వారికి గౌరవం, అవకాశాన్ని నిరాకరించిన లోతుగా పాతుకుపోయిన సోపానక్రమాన్ని సవాలు చేయడానికి వారికి అధికారం ఇచ్చింది. కుల ఆధిపత్య పునాదిని ప్రశ్నించిన భారతీయ ఆలోచనాపరులలో ఫూలే ఒకరు. ప్రధాన స్రవంతి జాతీయవాద కథనాల నుంచి ధైర్యంగా నిష్క్రమిస్తూ, ఆర్యులు అని పిలవబడేవారు భారతదేశానికి చెందినవారు కాదని, దిగువ కులాల పూర్వీకులైన అసలు నివాసులను లొంగదీసుకున్న విదేశీ ఆక్రమణదారులని ఆయన నొక్కి చెప్పారు. ఫూలే దృష్టిలో శూద్రులు, అతి-శూద్రులకు గౌరవాన్ని తిరిగి పొందడం కేవలం సామాజిక సంస్కరణ గురించి కాదు. అది చారిత్రక న్యాయాన్ని పునరుద్ధరించడం అని గ్రహించారు.

బాల గంగాధర్ తిలక్ వంటి నాయకులు ఆర్యుల యుగాన్ని కీర్తించిన సమయంలో ఫూలే ఆర్యుల పూర్వయుగాన్ని న్యాయం, సమానత్వం స్వర్ణయుగంగా జరుపుకుంటూ కథనాన్ని తలక్రిందులుగా చేశారు. కులఆధారిత వివక్షకు వ్యతిరేకంగా కార్మిక వర్గాలను ఉద్యమించమని కోరుతూ పీడిత వర్గాల మధ్య ఐక్యతకు ఆయన పిలుపునిచ్చారు. ఫూలే అత్యంత శక్తివంతమైన సైద్ధాంతిక ఆయుధం ఆయన కలం. 1873లో ఆయన రాసిన గులాంగిరి (బానిసత్వం) పుస్తకం భారతదేశంలోని దిగువ కులాల స్థితికి అమెరికాలోని ఆఫ్రికన్ బానిసల స్థితికి మధ్య స్పష్టమైన సమాంతరాన్ని చూపించింది. అమెరికన్ నిర్మూలనవాదులకు అంకితం చేయబడిన ఈ పుస్తకం సార్వత్రిక మానవ హక్కులు, గౌరవం కోసం ఒక ఉత్తేజకరమైన పిలుపు. ఫూలే ఉన్నత కుల, ఉన్నత వర్గాల కపటత్వాన్ని బయటపెట్టాడు.

వారు ఆధునికత ముసుగులో తమ కులపక్షపాతాన్ని కప్పిపుచ్చుకుంటున్నారని ఆరోపించాడు. ఫూలే సమానత్వం గురించి లింగ వివక్ష, స్త్రీ విద్య, సాధికారత దృక్పథం మహిళలకు విస్తరించింది. ఇది భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శిగా చేసింది. ఉన్నత కుల మహిళలకు కూడా ప్రాథమిక హక్కులు నిరాకరించబడిన సమాజంలో ఫూలే వారి విద్య కోసం పోరాడారు. పుణెలో బాలికలకోసం మొదటి పాఠశాలను స్థాపించడంలో ఆయన ప్రయత్నాలు పరాకాష్టకు చేరుకున్నాయి.

# ఉగ్ర తోడేళ్ల మారణ కాండ

%భారతదేశ చరిత్రలో అతిపెద్ద, ఘోరమైన ఉగ్రదాడిగా, నెత్తుటి ఏరులను పారించే విషాద ఘట్టంగా గుర్తుండిపోయిన ముంబై ఉగ్రదాడులు జరిగి ఇప్పటికి పదిహేడేళ్లు కావస్తోంది. దాడుల సూత్రధారుల్లో ఒకరైన తహవ్వుర్ రాణాను ఎట్టకేలకు అమెరికా భారత్‌కు అప్పగించింది. మరో నేరస్థుడు డేవిడ్‌కోల్మన్‌హెడ్లీ ఇంకా భారత్‌కు రావలసి ఉంది. తహవ్వుర్ రాణా అమెరికా నుంచి భారత్‌కు గురువారం చేరుకున్నాడు. చట్టం ముందు అతడిని నిలబెట్టేందుకు ఏళ్ల తరబడి నిరంతర సమష్టి ప్రయత్నాలు చేసినట్టు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) ప్రకటించింది. మరో కీలక సూత్రధారి డేవిడ్ హెడ్లీని భారత ప్రభుత్వం ఎప్పుడు తీసుకువస్తుందన్న ప్రశ్న ఎదురవుతోంది. ముంబై దాడులకు ముందు కుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కొల్మన్ హెడ్లీ ముంబైలో రెక్కీ నిర్వహించాడు.

అతడికి రాణా సహకరించినట్టు చెబుతున్నారు. అయితే హెడ్లీని అప్పగించడానికి అమెరికా సుముఖంగా లేదని తెలుస్తోంది. అందుకు కొన్ని చట్ట, దౌత్య, వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని నిఘా వర్గాలు వెల్లడించాయి. భారత్, పాక్, డెన్మార్క్‌కు తనను అప్పగించవద్దని 2010లోనే అమెరికాతో హెడ్లీ ఒక ఒప్పందం చేసుకున్నట్టు తెలుస్తోంది. ముంబై దాడుల్లో ప్రమేయం, లష్కరే తొయిబా, పాకిస్తాన్ ఐఎస్‌ఐతో సంబంధాల గురించి హెడ్లీ అంగీకరించడంతో అమెరికా దర్యాప్తు సంస్థలకు అతను కీలకంగా మారినట్టు తెలుస్తోంది. 2016లో ముంబై ప్రత్యేక కోర్టు విచారణలో ఉగ్రదాడికి రాణా రెక్కీ నిర్వహించినట్టు బయటపెట్టడంతో రాణా వ్యవహారమంతా వెలుగులోకి వచ్చింది.

రాణా అప్పగింతపై యావద్భారత దేశం భావోద్వేగాలకు గురైంది. ఇది భారత్‌కు అతిపెద్ద దౌత్యవిజయంగా స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆ దాడుల్లో అమరులైన సైనిక కుటుంబాలతో పాటు, బాధితురాలు, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను గుర్తించడంలో కీలక సాక్షిగా ఉన్న దేవికా రోటావన్ భావోద్వేగానికి గురయ్యారు. దాడులు జరిగిన సమయంలో ఆమె వయస్సు పదేళ్లే. కసబ్‌ను చూపించినప్పుడు తనకెవరైనా తుపాకీ ఇస్తే కాల్చేద్దామని అనుకున్నానని ఆమె తీవ్రంగా స్పందించారు. రాణాను అప్పగించడం భారత్‌కు దౌత్యపరమైన విజయం మాత్రమే కాదని, సాధారణ ప్రజల ప్రతీకారం కూడా అని ఈ దాడుల్లో అమరుడైన నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండ్ మేజర్ సందీప్ ఉన్ని కృష్ణన్ తండ్రి కె. ఉన్నికృష్ణన్ భావోద్వేగం వెలిబుచ్చారు. కేవలం రాణాను అప్పగించడంతో సంతృప్తి చెందలేమని, ఆ దాడుల్లో కీలక కుట్రదారుడైన డేవిడ్ కోల్మన్ హెడ్లీని కూడా తిరిగి భారత్‌కు తీసుకురావాలని సూచించారు.



తాజ్‌హోటల్‌లో ఉగ్రవాదుల చెరనుంచి బందీలను విడిపించే ఆపరేషన్‌కు మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ నాయకత్వం వహించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన సందీప్ తన సహచరులు వారిస్తున్నా వినకుండా ఎదురెళ్లి వీరోచితంగా పోరాడి అమరులయ్యారు. ఆయన ధైర్యసాహసాలకు అత్యున్నత శౌర్యపురస్కారం అశోకచక్ర లభించింది. తన కుమారుడు సందీప్ ఉగ్రదాడి బాధితుడు కాడు. మరణాన్ని ఎదుర్కొంటూ కర్తవ్యాన్ని వీరోచితంగా నిర్వర్తించిన సాహససైనికుడు అని కె. ఉన్నికృష్ణన్ శ్లాఘించారు. ఉగ్రవాది కసబ్‌ను సజీవంగా పట్టుకున్న ఆనాటి పోలీస్ ఆఫీసర్ హేమంత్ భవదంకర్ దాడులకు పాల్పడిన నేరస్థులందరికీ ఉరిశిక్ష విధిస్తేనే న్యాయం చేసినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. ముంబై ఉగ్రదాడులు 2008 నవంబర్ 26న జరిగాయి. ఇప్పటికి 17 ఏళ్లు అవుతున్నాయి.

ఈ దాడిలో 18మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, 308 మంది వరకు గాయపడ్డారు. దేశంలోని అత్యంత సురక్షితమైన ప్రదేశాల్లో ఒకటైన తాజ్‌మహల్ హోటల్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు మన భద్రతా వ్యవస్థను కూడా భగ్నం చేశారు. పాకిస్థాన్‌లోని కరాచీ నుంచి 10 మంది ఉగ్రవాదులు బోటులో సముద్ర మార్గం ద్వారా ముంబైలో ప్రవేశించారు. భారత నావికాదళాన్ని తప్పించుకోడానికి దారిలో ఒక భారతీయ పడవను హైజాక్ చేసి అందులో ఉన్న వారందరినీ చంపేశారు. రాత్రి 8 గంటల సమయంలో కొలాబా సమీపంలోని చేపల మార్కెట్‌లో దిగారు. కొలాబా నుండి ఉగ్రవాదులు ఒక్కొక్కరు నాలుగు బృందాలుగా టాక్సీలను తీసుకొని వారి గమ్యస్థానాలకు చేరుకున్నారు. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో ఛత్రపతి శివాజీ టెర్మినల్ రైల్వేస్టేషన్‌కు ఉగ్రవాదుల బృందం చేరుకుంది.

అందరి చేతుల్లో ఎకె 47 రైఫిల్స్ ఉండడంతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడుల్లో ఉగ్రవాది అజ్మల్ కసబ్ కూడా ఉన్నాడు. భద్రతా బలగాలు సజీవంగా పట్టుకున్నవారిని ఉరితీయడమైంది. ఆ రాత్రి ఉగ్రవాదులు ముంబైలోని పలు ప్రముఖ ప్రదేశాలను టార్గెట్ చేశారు. ముంబైలోని ప్రపంచస్థాయి హోటళ్లలో ఒకటైన తాజ్‌హోటల్, ఒబెరాయ్ ట్రైడెంట్ హోటల్, నారిమన్ హౌస్‌లపై దాడులు జరిగాయి. షా ఆఫ్ ముంబై అని పిలవబడే తాజ్‌హోటల్‌ను ఉగ్రవాదులు పూర్తిగా ధ్వంసం చేశారు. మూడు రోజులుగా భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. పోలీస్‌లు, సైన్యం కార్యకలాపాలు కూడా విఫలమైనట్టు కనిపించడంతో ఎన్‌ఎస్‌జి కమాండోలు రంగంలోకి దిగి ఉగ్రవాదులందరినీ హతమార్చారు. వారి ధైర్యసాహసాలతో భారత దేశానికి ఎదురైన విపత్తు తప్పింది. ఉగ్రవాద దాడులకు అజామ్ ఛీమా కీలక సూత్రధారిగా వ్యవహరించాడు. ఉగ్రవాదులకు అజామ్ శిక్షణ ఇచ్చినట్టు అమెరికా నిఘా వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాది కసబ్‌ను సజీవంగా పట్టుకున్నారు. కోర్టు ఉరి శిక్షవిధించడంతో 2012 నవంబర్ 21న పుణెలోని ఎరవాడ జైలులో ఉరి తీశారు.

# అసలు యుద్ధం చైనాతో



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరంభించిన యుద్ధానికి రెండు కోణాలున్నాయి. ఒకటి ఆర్థికం, రెండు వ్యూహాత్మకం. తక్కిన అన్ని దేశాలతో ఆయన లక్షాలు కేవలం ఆర్థికం. అవి స్వల్పకాలికం లేదా మధ్య కాలికమైనవి. అందుకు భిన్నంగా చైనాతో ఆర్థికం, దానితో పాటు వ్యూహాత్మకమైనవి. తమ ఆధిపత్యానికి సవాలుగా మారిన చైనాను అంతం చేయాలనే సామ్రాజ్యవాద పట్టుదల అది. అందులో స్వల్ప కాలికం, మధ్యకాలికం అంటూ లేవు. అన్నీ దీర్ఘకాలికమైనవి మాత్రమే. తాజాగా 9వ తేదీన చైనాపై సుంకాలను 125 శాతానికి పెంచటం, తక్కిన అన్ని దేశాలపై హెచ్చింపును 90 రోజులు వాయిదా వేసి చైనాకు అట్లా చేయకపోవటం ఇందుకొక సూచన మాత్రమే. సూటిగా చెప్పుకోవాలంటే పరిస్థితి ఈ విధంగా ఉంది. అమెరికాకు వివిధ దేశాల ఎగుమతి సుంకాలు, వాణిజ్య లోట్లు ఆర్థికంగా కొన్ని సమస్యలను కలిగిస్తున్నాయి.

అందులో సందేహం లేదు. కాని అందుకు బాధ్యత స్వయంగా అమెరికాదే తప్ప ఇతర దేశాలది కాదు. అమెరికాలో ప్రజలకు, ఆయా సంస్థలకు వినియోగదారీతత్తం చాలా ఎక్కువ. ప్రపంచంలో మరే దేశంలోనూ లేనంత ఎక్కువ. అందుకు తగినట్లు స్వదేశంలో సరకుల ఉత్పత్తి కొంతకాలంగా లేదు. పారిశ్రామికంగా కాని, వ్యవసాయికంగా కాని. అక్కడి ప్రభుత్వాలు ఆ ధోరణిని నియంత్రించే బదులు ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. వారికి ఆ సరుకులు వీలైనంత చవకగా లభించేందుకు ఇతర దేశాలతోస్వేచ్ఛా వాణిజ్యాలు, తమ వద్ద ఉత్పత్తికోసం భారీగా ఖర్చు అయ్యే పరిశ్రమలను తక్కువ ఖర్చు అయ్యే ఇతర దేశాలకు తరలించటం, అక్కడినుండి దిగుమతులపై తక్కువ సుంకాల విధింపు, తద్వారా దిగుమతి సరకుల ధరలు తక్కువగా ఉండేట్లు చూడటం వంటివి చేస్తూ వస్తున్నారు. వీటన్నింటి కారణంగా అమెరికాకు వాణిజ్య లోటు ఏర్పడటమన్నది చాలా సహజం. ఈ లోటు ఇపుడు కొత్తగా వచ్చిందో, చైనా వల్లనే వచ్చిందో కాదు. ఇండియాతోనూ గణనీయమైన లోటు ఉండటం తెలిసిందే. ఆ లోటును అమెరికా వాస్తవానికి ఇతర రూపాలలో తీర్చుకుంటూ వస్తున్నది కూడా. తాము మాత్రమే ఉత్పత్తి చేసే కొన్ని యంత్రాల ధరలు విపరీతమైన స్థాయిలో నిర్ణయించటం, తమ టెక్నలాజికల్ సర్వీసులు, బ్యాంకింగ్ సర్వీసులపై పూర్తి నియంత్రణ, డాలర్ ఆధిపత్యం కారణంగా ద్రవ్యమారకం విలువలు, అన్ని దేశాల ఎగుమతి దిగుమతులను ఆధారం చేసుకుంటూ ఆ మారకం విలువల హెచ్చింపులతో జరిగే సంపాదనలు అమెరికాకు బలమైన సాధనాలుగా మారాయి. లేనట్లయితే ఉదాహరణకు భారత దేశపు రూపాయి విలువ ఇంచుమించు వారానికి ఒకసారి చొప్పున ఇంతగా పతనం కావలసిన పరిస్థితి ఉండేది కాదు. ఆ విధంగా అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లపై ఆధిపత్యం ఒకటి కాగా, ఏ దేశం తన కరెన్సీని ముద్రించాలన్నా అందుకు తమ వద్ద ఉండే బంగారం నిల్వలు ఆధారం కావాలన్న అంతర్జాతీయ నియమాన్ని అమెరికా యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ డాలర్లను లెక్కా పత్రం లేకుండా ముద్రించి ప్రపంచం మీదకు వదలుతుండటం మరొకటిగా అమెరికాకు ఇతరత్రా గల వాణిజ్య లోటును కప్పిపెట్టుకుంటూ వస్తున్నాయి. వారిని అడిగేవారు, నియంత్రించే వారు లేకపోయారు. ఈ పరిస్థితులలో అమెరికా ప్రభుత్వాలు వాణిజ్యలోటు గురించి అపుడపుడు ప్రస్తావిస్తుండటం ఎప్పటి నుంచో ఉన్నా డెమోక్రాట్లు, రిపబ్లికన్లు ఇద్దరూ ఆ పని చేసినా, దానిని ఒక పెద్ద సమస్యగా ఎప్పుడూ ముందుకు తేలేదు.

ఇదంతా ఎట్లున్నా తమ వాణిజ్య లోటును తగ్గించుకోవాలనే ఆలోచన కలిగితే అందుకు ఎవరూ అభ్యంతర పెట్టలేరు. అది అమెరికా హక్కు. కాని అందుకు ఒక సవ్యమైన పద్ధతిని అనుసరించాలి. ఆయా దేశాలతో వాణిజ్య లోటు ఏ స్థాయిలో ఉంది? అందుకు కారణాలేమిటి? వాటిని నియంత్రించేందుకు తమ వైపు నుంచి, ఎదుటి వైపు వారి నుంచి ఏమి జరగాలి? ఆ పని స్వల్పకాలంలో, మధ్య కాలంలో, దీర్ఘకాలంలో జరిగేందుకు ప్రణాళికలు ఏమిటి? అన్నవి పరిశీలించి ఆ ప్రకారం ఇతరులతో చర్చిస్తూ పరిస్థితిని చక్కబెట్టుకోవాలి. మొత్తం ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా తనపై అటువంటి బాధ్యత ఆర్థికంగానేకాక రాజకీయంగా కూడా ఉంటుంది. అట్లా చేసినపుడే తమ కోణం నుంచి గాని, ఇతర దేశాల కోణం నుంచి గాని, మొత్తం ప్రపంచ కోణం నుంచి గాని అవసరమైన మార్పులు సజావుగా సాగుతాయి.

# నాడు కోవిడ్-19.. నేడు ట్రంప్ సుంకాలు..

# సంక్షోభాలే భారత్‌కు కొత్త అవకాశాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త అలజడిని సృష్టించారు. చైనాతో సహా వివిధ దేశాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడం ద్వారా ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. ఈ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టాక్ మార్కెట్లు భారీ కుదుపునకు గురయ్యాయి. రక్తమోడేలా నష్టాలబాట పట్టాయి. దీంతో తాత్కాలికంగా తన నిర్ణయంపై 90 రోజుల 'స్టే' విధించుకున్న ట్రంప్ చైనాపై మాత్రం వెనుకడుగు వేయలేదు.

దీనర్థం ప్రతి సంక్షోభంలో ఒక గొప్ప అవకాశం దాగుంటుంది అని. ప్రఖ్యాత శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ చెప్పిన సూక్తిగా ప్రపంచవ్యాప్తంగా ఈ మాట ప్రసిద్ధి చెందింది. దీన్ని ఆచరణలో నిజం చేసి చూపిస్తోంది నేటి నవ భారతదేశం. సాధారణంగా ఏదైనా సంక్షోభం తలెత్తిందంటే చాలు.. వ్యవస్థలు, దేశాలు కుదేలైపోతుంటాయి. కానీ భారత్ మాత్రం సంక్షోభాల నుంచి సరికొత్త అవకాశాలను సృష్టించుకుని పైకి ఎదుగుతోంది. ఇందుకు ఉదాహరణ కోవిడ్-19 సంక్షోభమే. కరోనా మహమ్మారి చైనా నుంచి విస్తరించి యావత్ ప్రపంచాన్ని చుట్టేసి ఉక్కిరిబిక్కిరి చేసిన సమయానికి భారత్ సర్జికల్ మాస్కులు, గ్లౌజులు సహా అనేక మెడికల్ పరికరాల కోసం దిగుమతులపైనే ఆధారపడాల్సిన స్థితిలో ఉంది. కానీ అతికొద్ది కాలంలోనే భారత్ స్వయంసమృద్ధిని సాధించడంతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. ఆ తర్వాత యావత్ ప్రపంచానికే కోవిడ్-19 వ్యాక్సిన్లు అందజేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ తర్వాత కూడా ఉక్రెయిన్-రష్యా యుద్ధం రూపంలో మరో సంక్షోభం తలెత్తినప్పుడు.. ప్రపంచం రెండుగా చీలిపోయింది. అయితే ఆ వర్గం లేదంటే ఈ వర్గం అన్నట్టుగా మిగతా దేశాలన్నీ వ్యవహరిస్తే.. భారత్ మాత్రం ధైర్యంగా తటస్థ వైఖరిని అవలంబించింది. అంతేకాదు.. రష్యాను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో ఆ దేశ ఉత్పత్తులపై నాటూ దేశాలు ఆంక్షలు పెట్టినప్పుడు.. రష్యా చమురును అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి భారత్ తన అవసరాలు తీర్చుకుంది. గత కాలంలో ఇలాంటి విజయగాథలు ఎన్నో కనిపిస్తాయి. అయితే ఇప్పుడు తాజాగా మరో సంక్షోభం తలెత్తింది. అది అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాల రూపంలో ఎదురైంది. అయితే.. 90రోజులు సుంకాలకు బ్రేక్ వేసినా.. మున్ముందు ఈ సంక్షోభాన్ని భారత్ ఎలా ఎదుర్కోబోతుంది అన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

అమెరికా సుంకాలు: భారత్‌కు సంక్షోభమా, వరమా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త అలజడిని సృష్టించారు. చైనాతో సహా వివిధ దేశాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడం ద్వారా ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. ఈ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టాక్ మార్కెట్లు భారీ కుదుపునకు గురయ్యాయి. రక్తమోడేలా నష్టాలబాట పట్టాయి. దీంతో తాత్కాలికంగా తన నిర్ణయంపై 90 రోజుల 'స్టే' విధించుకున్న ట్రంప్ చైనాపై మాత్రం వెనుకడుగు వేయలేదు. ఆ దేశంపై మొదట ప్రకటించిన 54% సుంకాన్ని ఏకంగా 125%కి పెంచినట్లు ప్రకటించారు. ఇతర దేశాలపై 90 రోజుల విరామంతో 10% బేస్‌లైన్ సుంకాన్ని కొనసాగించారు. ఈ పరిణామాలు భారత్‌కు సవాళ్లను, అవకాశాలను రెండింటినీ తెచ్చిపెడుతున్నాయి. కోవిడ్-19 సంక్షోభ సమయంలో భారత్ తనను తాను ఉత్పత్తి కేంద్రంగా మలచుకున్న విధానంతో పోల్చితే, ఈ సుంకాలు భారత్‌కు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో విశ్లేషిద్దాం.

కోవిడ్-19 సంక్షోభం %జం% అమెరికా సుంకాలు:




సారూప్యతలు, వ్యత్యాసాలు

2020లో కోవిడ్-19 మహమ్మారి సరఫరా గొలుసులను ఛిన్నాభిన్నం చేసినప్పుడు, చైనాపై ఆధారపడిన అనేక అంతర్జాతీయ సంస్థలు ప్రత్యామ్నాయ గమ్యస్థానాల కోసం చూశాయి. భారత్ ఈ సంక్షోభాన్ని వరంగా మలచుకుంది. "మేక్ ఇన్ ఇండియా" మరియు "ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్" (%ఊూ×%) పథకాల ద్వారా ఎలక్ట్రానిక్స్, ఫార్మా, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లో ఉత్పత్తిని పెంచింది. ఫాక్స్‌కాన్, శామ్‌సంగ్ వంటి సంస్థలు చైనా నుంచి భారత్‌కు తమ యూనిట్లను తరలించాయి. దీని ఫలితంగా, 2023 నాటికి భారత్ మొబైల్ ఫోన్ ఎగుమతులు %వి%20 బిలియన్లకు చేరాయి, ఐఫోన్ తయారీలో 25% వాటాను లక్ష్యంగా పెట్టుకుంది.

ఇప్పుడు, అమెరికా సుంకాలు కూడా చైనాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. 125% సుంకాలతో చైనా ఉత్పత్తులు అమెరికా మార్కెట్‌లో ఖరీదైనవిగా మారాయి. దీంతో సంస్థలు భారత్, వియాత్నాం వైపు చూస్తున్నాయి. కోవిడ్ సమయంలో సరఫరా సమస్యలు వస్తు రవాణాపై ప్రభావం చూపితే, ఇప్పుడు సుంకాలు ఆర్థిక ఒత్తిడి ద్వారా అదే ఫలితాన్ని సాధిస్తున్నాయి. అయితే, కోవిడ్ సంక్షోభం ఒక అత్యవసర పరిస్థితి కాగా, సుంకాలు ఒక దీర్ఘకాల వాణిజ్య విధానం. ఇది భారత్‌కు స్థిరమైన ప్రయోజనాలను అందించే అవకాశం ఉంది. అలాగని సవాళ్లు కూడా లేకపోలేదు.

భారత్‌పై ప్రభావం %-% ప్రయోజనాలు

తయారీ కేంద్రంగా అవకాశం: చైనాపై 125% సుంకాలు, వియాత్నాంపై 46%, బంగ్లాదేశ్‌పై 37% సుంకాలతో భారత్ (26%) సాపేక్షంగా తక్కువ సుంకాలతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, మెషినరీ రంగాల్లో భారత్ ఎగుమతులు పెరిగే అవకాశం ఉంది. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (%+ు=×%) ప్రకారం, చైనా, తైవాన్ నుంచి సప్లై చైన్ తెగిపోయి, భారత్‌కు లబ్ధి చేకూర్చే అవకాశం ఉంది.

ఎగుమతి పోటీతత్వం: అమెరికా మార్కెట్‌లో చైనా ఉత్పత్తులు ఖరీదైనవిగా మారడంతో, భారత టెక్స్‌టైల్స్, ఫార్మా ఉత్పత్తులు పోటీపడే అవకాశం పెరుగుతుంది. కోవిడ్ సమయంలో ఫార్మా ఎగుమతులు పెరిగినట్లే, ఇప్పుడు కూడా ఈ రంగం లబ్ధి పొందవచ్చు.

ఆర్థిక వృద్ధి: ఎగుమతులు పెరిగితే, భారత్ జీడీపీలో సానుకూల మార్పు కనిపిస్తుంది. కోవిడ్ తర్వాత డిజిటల్ ఎకానమీ %వి%1 ట్రిలియన్ వృద్ధికి దోహదపడినట్లే, సుంకాలు కూడా "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడవచ్చు.

సుంకాల భారం: భారత్‌పై 26% సుంకాలు ఐటీ, ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రభావితం చేయనున్నాయి. కోవిడ్ సమయంలో డిమాండ్ తగ్గినప్పుడు ఎగుమతులు పడిపోయినట్లే, ఇప్పుడు ఖర్చు పెరగడం వల్ల చిన్న, మధ్య తరహా సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

మౌలిక సదుపాయాల లోపం: కోవిడ్ సమయంలో లాజిస్టిక్స్ సమస్యలు ఉత్పత్తిని ఆలస్యం చేశాయి. ఇప్పుడు కూడా రవాణా, తయారీ సామర్థ్యాలు మెరుగుపడకపోతే, పెట్టుబడులు వియాత్నాం వైపు మళ్లే ప్రమాదం ఉంది.

ప్రతీకార ఒత్తిడి: అమెరికా తరహాలో భారత్ కూడా ప్రతీకార సుంకాలు విధిస్తే.. ఎగుమతులపై ప్రభావం పడుతుంది. అయితే భారత్ మాత్రం అమెరికాతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సుంకాల భారాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తోంది.

చైనాకు పూర్తి ప్రత్యామ్నాయంగా భారత్ ఎదగాలంటే, కోవిడ్ సమయంలో వేగంగా చేసినట్లు విధాన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి అవసరం. చైనా దశాబ్దాలుగా నిర్మించిన సరఫరా గొలుసు (%ూబజూజూశ్రీఎ జష్ట్రుఱఅ%) స్థాయిని సాధించడం స్వల్పకాలంలో కష్టం. అయితే, 125% సుంకాలు చైనాను బలహీనపరుస్తున్నందున, భారత్ తక్కువ సాంకేతికత కలిగిన తయారీ రంగాల్లో (టెక్స్‌టైల్స్, ఫర్నిచర్) ఆకర్షణీయ గమ్యస్థానంగా మారవచ్చు. కోవిడ్ సమయంలో ఫార్మా రంగంలో చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదిగినట్లే, ఇప్పుడు ఇంకా అనేక ఇతర రంగాల్లో ఈ అవకాశం ఉంది. కోవిడ్-19 సంక్షోభం ఒక అత్యవసర పరిస్థితిని సృష్టించి, భారత్‌ను తాత్కాలిక ఉత్పత్తి కేంద్రంగా మార్చగలిగింది. అమెరికా సుంకాలు మాత్రం దీర్ఘకాల వాణిజ్య ఒత్తిడిని తెచ్చిపెడుతున్నాయి, ఇది భారత్‌కు సవాళ్లతో పాటు స్థిరమైన అవకాశాలను అందిస్తోంది. ఈ సంక్షోభాన్ని వరంగా మలచుకోవాలంటే, కోవిడ్ సమయంలో వేగవంతమైన చర్యల్లాగే, ఇప్పుడు లాజిస్టిక్స్ మెరుగుదల, సంస్కరణలపై దృష్టి అవసరం. చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగడం సాధ్యమే, కానీ దీనికి దీర్ఘకాల వ్యూహం, అంతర్జాతీయ సహకారం కీలకం. 90 రోజుల విరామం భారత్‌కు సన్నద్ధమయ్యే అవకాశాన్ని ఇస్తుంది. ఇది సద్వినియోగం చేసుకుంటే, భారత్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త శక్తిగా అవతరించవచ్చు.

# ముంబై దాడుల సూత్రధారి తహవ్వూర్ రాణా తరపున వాదిస్తున్న న్యాయవాది ఎవరు?

ముంబై 26/11 దాడిలో ప్రధాన నిందితుడైన తహవ్వూర్ రాణా భారతదేశానికి తీసుకువచ్చారు ఎన్ఐఏ అధికారులు. దీని తర్వాత అతన్ని పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అయితే న్యాయవాది పియూష్ సచ్‌దేవా కోర్టులో రాణా కేసును వాదిస్తున్నారు. సచ్‌దేవా ఢిల్లీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీతో అనుబంధం ఉంది. రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ అతనికి ఇచ్చిన బాధ్యత కారణంగానే అతను ఈ కేసులో వాదనలు వినిపిస్తున్నారు.

ముంబై దాడుల సూత్రధారి తహవ్వూర్ రాణా తరపున వాదిస్తున్న న్యాయవాది ఎవరు?

తేదీ 26 నవంబర్ 2008, ముంబైలో ఉగ్రవాద దాడి జరిగిన రోజు ఇదే. ఈ దాడి జరిగి దాదాపు 17 సంవత్సరాలు అయ్యింది. కానీ ఈ కుట్రలో నిందితులైన చాలా మందికి ఇంకా శిక్ష పడలేదు. ముంబై ఉగ్రవాద దాడుల సూత్రధారి తహవ్వూర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుండి భారతదేశానికి తీసుకువచ్చారు. ఇప్పుడు ఈ ఉగ్రవాద దాడిని ఎలా చేశారు..? ఏ కుట్ర పన్నారో త్వరలో బయటపడనుంది. కుట్ర వెనుక దాగి ఉన్న అన్ని రహస్యాలు బయటపడతాయి. ముంబై దాడుల ప్రధాన నిందితుడు తహవూర్ రాణాను ఎన్ఐఏ అధికారులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడి నుంచి %చీ×ూ% అతని 18 రోజుల కస్టడీకి తీసుకుంది. నిందితుడు తహవూర్ రాణా అమెరికాలో నివసిస్తున్న పాకిస్తానీ పౌరుడు. రాణాను ఉరితీయాలనే డిమాండ్ ఉంది. అయితే భారతదేశంలో రాణా తరుఫున కేసును వాదించడానికి, అతనిని ఉరి నుండి కాపాడటానికి, న్యాయవాది పియూష్ సచ్‌దేవా వకల్తా పుచ్చుకున్నాడు.



పియూష్ సచ్‌దేవా (37) ఢిల్లీకి చెందిన న్యాయవాది. అతను ఢిల్లీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీతో అనుబంధం ఉంది. అయితే, రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ అతనికి ఇచ్చిన బాధ్యత కారణంగానే అతను ఈ కేసులో వాదిస్తున్నారు. రాణాను భారతదేశ శత్రువుగా పరిగణించే చోట అతని తరుపున వాదనలు వినిపించనున్నారు. మరోవైపు, భారత న్యాయ వ్యవస్థ ప్రతి ఒక్కరికీ కోర్టులో పోరాడటానికి అవకాశం కల్పిస్తుంది. న్యాయవాదిని ఏర్పాటు చేస్తుంది. దీని కింద పియూష్ సచ్‌దేవా తన కేసును వాదిస్తారు.

న్యాయవాది సచ్‌దేవా 2011లో పూణేలోని ఐఎల్ఎస్ లా కాలేజీ నుండి లా డిగ్రీని అందుకున్నారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీ నుండి ఇంటర్నేషనల్ బిజినెస్ అండ్ కమర్షియల్ లాలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. అతని జీవితంలోని న్యాయ ప్రయాణం చాలా సుదీర్ఘమైంది. 2012 నుండి ప్రారంభమై దశాబ్దానికి పైగా కొనసాగింది. వృత్తిలో ప్రయాణం ఎంత ఎక్కువైతే, అతనికి అంత ఎక్కువ అనుభవం ఉంటుంది. ఒక ఖైదీ కోర్టులో తన వాదన వినిపించుకోవడానికి న్యాయవాదిని నియమించుకోలేకపోతే, తన కేసును వాదించడానికి ఏ న్యాయవాది సిద్ధంగా లేకుంటే, అతను లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి న్యాయవాదిని అడగవచ్చు. దీని తరువాత, నిందితుడి అభ్యర్థన మేరకు, లీగల్ సర్వీసెస్ అథారిటీ అతని రక్షణ కోసం ఒక న్యాయవాదిని నియమిస్తుంది. దీని కింద, నిందితుడు తహవ్వూర్ రాణా న్యాయవాదిగా పియూష్ సచ్‌దేవా నియమితులయ్యారు. నిజానికి, న్యాయవాది సచ్‌దేవా నిందితుడు తహవ్వూర్ రాణా కేసును వాదించడం ద్వారా తన బాధ్యతను నిర్వర్తిస్తున్నాడు.

## అక్షయ తృతీయకు ముందు భగ్గుమంటున్న బంగారం ధర.. తులంపై ఎంత పెరిగిందో తెలుసా?



బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత వారం రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన పసిడి ధరలు నిన్నటి నుంచి రికార్డ్ సృష్టిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి..

%+శీశ్రీుఎ ్రాతీఱఅఎవ%: అక్షయ తృతీయకు ముందు భగ్గుమంటున్న బంగారం ధర.. తులంపై ఎంత పెరిగిందో తెలుసా?

%అక్షయ తృతీయకు ముందు బంగారు మార్కెట్లో చాలా కార్యకలాపాలు జరుగుతాయి. బంగారం ధరల్లో బలమైన పెరుగుదల ఉంది. ఫ్యూచర్స్ మార్కెట్ %వీజశ%లో, 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ.12,00 పెరిగి 93224 వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో దేశీయ మార్కెట్లో బంగారం కూడా 10 గ్రాములకు రూ.95,400 వద్ద ట్రేడవుతోంది. ఇక వెండి ధర కిలోకు రూ.97,100 వద్ద కొనసాగుతోంది. ఏప్రిల్ 11న ఉదయం 11 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1850 పెరుగగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాములపై ఏకంగా రూ.2,020 ఎగబాకింది. ఒకవైపు, ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు పెరుగుతున్నాయి. మరోవైపు, దేశీయ మార్కెట్లో బంగారం 10 గ్రాములకు రికార్డు స్థాయిలో రూ.95,400 కు చేరుకుంది. బంగారం ధర రూ.2,020 పెరిగింది.

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఈరోజు ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10 గ్రాములకు రూ.2,020 పెరిగి రూ.95,550 వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో దేశ ఆర్థిక రాజధాని ముంబైలోఅక్కడ కూడా బంగారం ధరలు పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు కొనడానికి, మీరు రూ. 95,400 చెల్లించాల్సి ఉంటుంది. ఇక తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,400కు చేరుకోగా, 22 క్యారెట్ల ధర రూ.87,450 వద్ద ట్రేడవుతోంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి. అందుకే గోల్డ్ ధరలు స్థిరంగా ఉండవు. ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బంగారు ఆభరణాల దిగుమతులపై సుంకాలు విధించడంతో పసిడి పరుగు ఆగింది. అది కాస్త ఇప్పుడు రివర్స్ అవుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 17 సార్లు ఆల్ టైమ్ రికార్డులను తాకింది. ఇక్కడి నుంచి బంగారం ధర రూ. లక్ష దిశగా దూసుకువెళుతున్న సమయంలో ఆగింది. కానీ కొందరేమో రూ.56 వేలకు దిగి వస్తుందని చెబుతుండగా, మరి కొంత మంది నిపుణులు లక్ష మార్క్ దాటే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

మళ్లీ బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో..

%బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత వారం రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన పసిడి ధరలు నిన్నటి నుంచి రికార్డ్ సృష్టిస్తోంది. రూ.89 వేల వరకు వెళ్లిన తులం బంగారం ధర.. నిన్న ఉదయం ఏకంగా రూ.3000 వరకు ఎగాకి రూ.93,000 వరకు చేరుకుంది. ఇప్పుడు కూడా అదే రేంజ్‌లో కొనసాగుతోంది. నిన్నటి నుంచి భారీగా పెరుగూనే ఉంది. ప్రస్తుతం తులం బంగారం ధర రూ.93,390 వద్ద కొనసాగుతోంది.అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి. అందుకే గోల్డ్ ధరలు స్థిరంగా ఉండవు. ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బంగారు ఆభరణాల దిగుమతులపై సుంకాలు విధించడంతో పసిడి పరుగు ఆగింది. అది కాస్త ఇప్పుడు రివర్స్ అవుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 17 సార్లు ఆల్ టైమ్ రికార్డులను తాకింది. ఇక్కడి నుంచి బంగారం ధర రూ. లక్ష దిశగా దూసుకువెళుతున్న సమయంలో ఆగింది. కానీ కొందరేమో రూ.56 వేలకు దిగి వస్తుందని చెబుతుండగా, మరి కొంత మంది నిపుణులు లక్ష మార్క్ దాటే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇక ఏప్రిల్ 11వ తేదీన దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,760 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,540 వద్ద ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ఇక వెండి విషయానికొస్తే బంగార బాటలోనే పయనిస్తోంది. ఇది కూడా భారీగానే పెరిగింది. కిలో వెండి ధర రూ.97,100 వద్ద ఉంది. కొన్ని ప్రాంతాల్లో లక్షకుపైనే ఉంది.

ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

## కేంద్రం సంచలన నిర్ణయం.. మే 1 నుంచి దేశంలోని ఈ 15 బ్యాంకులు విలీనం!

ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం.. దీని ప్రభావం దేశంలోని 11 రాష్ట్రాలలో కనిపిస్తుంది. అవి ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ మరియు కాశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్. ఈ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు..%మే 1 నుండి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో 'ఒక రాష్ట్రం %-% ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (ఆర్ఆర్‌బీ)' అనే విధానం మే 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ ప్రతిపాదన ప్రకారం.. 11 రాష్ట్రాలలో 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విలీనం ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణలో నాల్గవ దశ. దీని తర్వాత దేశంలో %==దీ (=వస్త్రఱశీఅుశ్రీ =బత్తీుశ్రీ దీుఱఅఎ%)ల సంఖ్య 43 నుండి 28కి తగ్గుతుంది. ఈ బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%ూదీ×%)తో సహా అనేక ప్రభుత్వ బ్యాంకులతో అనుబంధంగా ఉన్నాయి. ఇది గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తుంది.ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం.. దీని ప్రభావం దేశంలోని 11 రాష్ట్రాలలో కనిపిస్తుంది. అవి ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ మరియు కాశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్. ఈ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఒకే సంస్థగా విలీనం కానున్నాయి. ఈ విధంగా ప్రభుత్వం 'ఒక రాష్ట్రం-ఒక %==దీ%' లక్ష్యాన్ని సాధించవచ్చు. ఈ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం తేదీ మే 1, 2025గా నిర్ణయించారు.

# కోల్‌కతా చేతిలో చెన్నై చిత్తు













%ఐపిఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పరాజయాలు పరంపర కొనసాగుతూనే ఉంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ 8 వికెట్ల తేడాతో సిఎస్‌కెను చిత్తుగా ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సిఎస్‌కె 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 103 పరుగు లు మాత్రమే చేసింది. విజయ్ శంకర్ (29) ఒక్కడే కాస్త ధాటిగా ఆడాడు. శివమ్ దూబు 31 (నాటౌ ట్) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ మూడు, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి రెండేసి వికెట్లను పడగొట్టారు. తర్వాత బ్యా టింగ్ చేపట్టిన కోల్‌కతా 10.1 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అ దుకుంది. ఓపెనర్లు క్వింటన్ డికాక్, సునీల్ నరైన్ మెరుపు ఆరంభాన్ని అందించారు. డికాక్ 16 బం తుల్లోనే 3 సిక్సర్లతో 23 పరుగులు చేశాడు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన నరైన్ 18 బంతుల్లోనే ఐదు సిక్సర్లు, రెండు సిక్స్‌లతో 44 పరగులు సా ధించాడు. కెప్టెన్ రహానె 20 (నాటౌట్), రింకు సింగ్ 15 (నాటౌట్) కీలక పాత్ర పోషించారు.

ఐపీఎల్‌లో ఐదు సార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)కు ఈ సీజన్‌లో సారథి మారినా ఆ జట్టు రాత మారలేదు. రుతురాజ్ గాయపడటంతో దిగ్గజ సారథి మహేంద్రసింగ్ ధోనీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినా.. చెపాక్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 8 వికెట్ల తేడాతో ఘోర ఓటమిని మూటగట్టుకుంది.

%ఖీఖఎవఎశీశీని

: ఐపీఎల్‌లో ఐదు సార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)కు ఈ సీజన్‌లో సారథి మారినా ఆ జట్టు రాత మారలేదు. రుతురాజ్ గాయపడటంతో దిగ్గజ సారథి మహేంద్రసింగ్ ధోనీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినా.. చెపాక్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 8 వికెట్ల తేడాతో ఘోర ఓటమిని మూటగట్టుకుంది. బ్యాటింగ్ వైఫల్యంతో మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే.. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 103 పరుగులకే పరిమితమైంది. అందరూ విఫలమైనా గుడ్డిలో మెల్లలా శివమ్ దూబె (29 బంతుల్లో 31 నాటౌట్, 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' సునీల్ నరైన్ (3/13) బంతితో పాటు బ్యాట్ (18 బంతుల్లో 44, 2 ఫోర్లు, 5 సిక్సర్లు)తోనూ రాణించి కేకేఆర్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఛేదనను కోల్‌కతా 10.1 ఓవర్లలోనే దంచేసింది. ఈ సీజన్‌లో కోల్‌కతాకు ఇది మూడో విజయం కాగా చెన్నైకి ఇది వరుసగా ఐదో ఓటమి.

31/2. తొలి పవర్ ప్లే ముగిసేసరికి చెన్నై స్కోరిది. ప్రత్యర్థి జట్లన్నీ పవర్ ప్లేలో వీరబాదుడు బాదుతూ వీలైనన్ని ఎక్కువ పరుగులు రాబడుతుంటే చెన్నై ఆటతీరు మాత్రం నానాటికీ తీసికట్టుగా మారుతుందనడానికి ఈ స్కోరే నిదర్శనం. ఈ సీజన్‌లో దారుణంగా విఫలమవుతున్న రచిన్ (4) మళ్లీ నిరాశపరచగా కాన్వే (12), రుతురాజ్ స్థానంలో వచ్చిన త్రిపాఠి (16) అతడినే అనుసరించారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోషన్ పొందిన విజయ్ శంకర్ (29) నిలదొక్కుకున్నట్టే కనిపించినా స్పిన్నర్ల రాకతో అతడూ నిష్క్రమించాడు. కోల్‌కతా స్పిన్నర్ల ధాటికి చెన్నై మిడిలార్డర్ పేకమేడలా కుప్పకూలింది. అశ్విన్ (1) సింగిల్ డిజిట్‌కే పరిమితమవగా జడేజా, దీపక్ హుడా డకౌట్ అయ్యారు. చెన్నై భారీ ఆశలు పెట్టుకున్న సారథి ధోనీ (1) కూడా ఒక్క పరుగుకే పెవిలియన్ చేరాడు. దూబె ఆఖరిదాకా క్రీజులో నిలిచినా అతడూ బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. ఐపీఎల్‌లో చెన్నైకి ఇది రెండో అత్యల్ప స్కోరు కాగా చెపాక్‌లో ఇదే మొదటిది. నరైన్‌తో పాటు కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి (2/22), హర్షిత్ రాణా (2/16) పొదుపుగా బౌలింగ్ చేసి చెన్నైని కట్టడిచేశారు.

దంచిన నరైన్

స్వల్ప లక్ష్యాన్ని తొందరగా పూర్తిచేసి నెట్ రన్‌రేట్‌ను పెంచుకోవాలనే ఉద్దేశంతో బరిలోకి దిగిన కేకేఆర్ తొలి ఓవర్ నుంచే దూకుడుగా ఆడింది. ఖలీల్ తొలి ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్సర్‌తో ఛేదన మొదలెట్టిన నరైన్.. క్రీజులో ఉన్నంతసేపు దూకుడుగా ఆడాడు. డికాక్ (23) మూడు సిక్సర్లు కొట్టి ఊపుమీదే కనిపించినా తక్కువ స్కోరుకే నిష్క్రమించాడు. కానీ రహానే అండతో నరైన్ రెచ్చిపోయాడు. ఖలీల్ 6వ ఓవర్లో 6, 4తో రెచ్చిపోయాడు. రహానే, రింకూ గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు.

1 చెపాక్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోవడం చెన్నైకి ఇది తొలిసారి

ఐపీఎల్‌లో చెన్నై వరుసగా ఐదు మ్యాచ్‌లు ఓడిపోవడం ఇది మొదటిసారి

సంక్షిప్త స్కోర్లు

చెన్నై: 20 ఓవర్లలో 103/9 (దూబె 31 నాటౌట్, విజయ్ 29, నరైన్ 3/13, హర్షిత్ 2/16)

కోల్‌కతా: 10.1 ఓవర్లలో 107/2 (నరైన్ 44, డికాక్ 23, నూర్ 1/8, అన్షుల్ 1/19)



## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 5 | 4 | 1 | 8 | 1.41 |
| ఢిల్లీ | 4 | 4 | 0 | 8 | 1.27 |
| కోల్‌కతా | 6 | 3 | 3 | 6 | 0.80 |
| బెంగళూరు | 5 | 3 | 2 | 6 | 0.53 |
| పంజాబ్ | 4 | 3 | 1 | 6 | 0.28 |
| లక్నో | 5 | 3 | 2 | 6 | 0.07 |
| రాజస్థాన్ | 5 | 2 | 3 | 4 | -0.73 |
| ముంబై | 5 | 1 | 4 | 2 | -0.01 |
| చెన్నై | 6 | 1 | 5 | 2 | -1.55 |
| హైదరాబాద్ | 5 | 1 | 4 | 2 | -1.62 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# ఇండియాలో రిచెస్ట్ స్టేట్స్ ఇవే.. టాప్ 3లో నిలిచి షాకిచ్చిన ఆ రాష్ట్రం..

భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండడంలో రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో కొన్ని రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా ఉంటే మరికొన్ని రాష్ట్రాలు బలహీనమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నాయి. జనాభాతో పాటుగా ఆర్థిక రంగాల్లోనూ కొన్ని రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకు సవాలు విసురుతున్నాయి. మరి అవేంటో ఒకసారి తెలుసుకుందాం..

భారతదేశం, ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు జాతీయ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరిస్తున్నాయి. 2023-24 గణాంకాల ప్రకారం, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్డీపీ) మరియు తలసరి ఆదాయం ఆధారంగా భారతదేశంలోని మొదటి మూడు సంపన్న రాష్ట్రాలు మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లు.

మహారాష్ట్ర: ఆర్థిక రాజధాని

మహారాష్ట్ర రాష్ట్రం దేశ జీడీపీకి 13.3% సహకారం అందిస్తూ భారతదేశంలో అత్యంత సంపన్న రాష్ట్రంగా నిలిచింది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే 150.7% ఎక్కువ. దేశ ఆర్థిక రాజధాని ముంబై ఈ రాష్ట్రంలో ఉంది. బాలీవుడ్ సినిమా పరిశ్రమ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఆర్థిక సంస్థలు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్ వంటి పారిశ్రామిక దిగ్గజాలు మహారాష్ట్ర ఆర్థిక బలానికి ఊతం ఇస్తున్నాయి. ముంబైలో 90 మంది బిలియనీర్లు నివసిస్తున్నారు.

తమిళనాడు: పారిశ్రామిక శక్తి

తమిళనాడు దేశ జీడీపీకి 8.9% సహకారం అందిస్తూ రెండవ స్థానంలో ఉంది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే 171.1% ఎక్కువగా ఉంది. ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో బలమైన పునాదితో తమిళనాడు ఆర్థిక వ్యవస్థ గణనీయంగా వృద్ధి చెందుతోంది. చెన్నై, ఈ రాష్ట్ర రాజధాని, ఐటీ మరియు తయారీ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది.

ఉత్తరప్రదేశ్: బహుముఖ ఆర్థిక వ్యవస్థ

ఉత్తరప్రదేశ్ దేశ జీడీపీకి 8.4% సహకరిస్తూ మూడవ స్థానంలో నిలిచింది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటులో 50.8% ఉంది. వ్యవసాయం, తయారీ, సేవల రంగాలలో ఈ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోంది.

ఈ మూడు రాష్ట్రాలు భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన స్తంభాలుగా నిలుస్తూ, దేశ సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రాష్ట్రాల విజయం వెనుక బలమైన పారిశ్రామిక నిర్మాణం, వ్యాపార సౌలభ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయి.

ఇవే కారణాలు..

మహారాష్ట్రజి

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 13.3%



తలసరి ఆదాయం: జాతీయ సగటు కంటే 150.7%

ప్రధాన రంగాలు: ఆర్థిక సేవలు, సినిమా (బాలీవుడ్), తయారీ, ఐటీ

విశేషాలు: ముంబై, దేశ ఆర్థిక రాజధాని, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్ వంటి పారిశ్రామిక దిగ్గజాలకు నిలయం. ముంబైలో 90 మంది బిలియనీర్లు ఉన్నారు.

తమిళనాడుజి

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 8.9%

తలసరి ఆదాయం: జాతీయ సగటు కంటే 171.1%

ప్రధాన రంగాలు: ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

విశేషాలు: చెన్నై ఐటీ మరియు తయారీ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. రాష్ట్రం బలమైన పారిశ్రామిక పునాదితో వేగంగా వృద్ధి చెందుతోంది.

ఉత్తరప్రదేశ్

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 8.4%

తలసరి ఆదాయం: జాతీయ సగటులో 50.8%

ప్రధాన రంగాలు: వ్యవసాయం, తయారీ, సేవలు

విశేషాలు: జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్, విభిన్న ఆర్థిక కార్యకలాపాల ద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తోంది.

# ఢిల్లీకి విమానంలో వెళ్తున్నారా? అయితే ఈ సమాచారం మీ కోసమే..!

భారత మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ భారతరత్న మరియు నిషాన్-ఎ-పాకిస్తాన్ అవార్డులను అందుకున్న ఏకైక వ్యక్తి. ప్రధానిగా సేవలందించిన ఆయన తన సింప్లిసిటీ, క్రమశిక్షణకు పేరుగాంచారు. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన రాజకీయ జీవితం గురించి కొన్ని ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం..

భారత ప్రభుత్వం అందించే అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న, అలాగే పాకిస్థాన్ ప్రభుత్వం అందించే వాళ్ల దేశ అత్యున్నత పౌర పురస్కారం నిషాన్-ఎ-పాకిస్థాన్ అవార్డులు అందుకున్న ఏకైక వ్యక్తి ఉన్నారు. ఆయన మన భారతీయుడే. పైగా మన దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి, దేశ ప్రధానిగా కూడా సేవలు అందించారు. ఆయన మరెవరో కాదు.. భారత మాజీఢిల్లీకి విమానంలో వెళ్తున్నారా? అయితే ఈ సమాచారం మీ కోసమే..!

ఢిల్లీకి ఏదైనా పని ఉండి వెళ్తున్నారా? వీసా ఇంటర్వ్యూకు అపాయింట్‌మెంట్ తీసుకున్నారా? అయితే ఈ సమాచారం మీ కోసమే. ఢిల్లీకి రాకపోకలు సాగించే విమాన సర్వీసులు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఈ విషయాన్ని విమానాశ్రయ అధికారులే స్వయంగా ప్రకటించారు. ఇదేదో ఒకట్రెండు రోజుల సమస్య కాదు. ఏకంగా 4 నెలల పాటు ఈ ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు.

ఢిల్లీకి విమానంలో వెళ్తున్నారా? అయితే ఈ సమాచారం మీ కోసమే..!

ఢిల్లీకి ఏదైనా పని ఉండి వెళ్తున్నారా? వీసా ఇంటర్వ్యూకు అపాయింట్‌మెంట్ తీసుకున్నారా? అయితే ఈ సమాచారం మీ కోసమే. ఢిల్లీకి రాకపోకలు సాగించే విమాన సర్వీసులు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఈ విషయాన్ని విమానాశ్రయ అధికారులే స్వయంగా ప్రకటించారు. ఇదేదో ఒకట్రెండు రోజుల సమస్య కాదు. ఏకంగా 4 నెలల పాటు ఈ ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. ఆ విమానాశ్రయంలో ప్రధాన రన్‌వే మూసివేయడమే ఈ ఆలస్యానికి కారణం. ప్రపంచంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఢిల్లీ ఒకటి. ఇక్కడ నిమిష నిమిషానికి విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అవుతుంటాయి. అలాంటి రద్దీ విమానాశ్రయంలో ప్రధాన రన్ వే మూసేస్తే దాని ప్రభావం ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

దేశ రాజధానిలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రన్‌వే 10/28ను %జూూ-×××% స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని విమానాశ్రయ అధికారులు నిర్ణయించుకున్నారు. ఈ పనులు ఏప్రిల్ 8న ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది జులై 31 వరకు జరగనున్నాయి. అంటే.. దాదాపు 4 నెలల పాటు ఈ పనులు జరుగుతాయి. ఈ పనులు జరిగినంత కాలం పాటు రన్‌వే ను మూసివేయక తప్పదు. అందుకే విమానాల రాకపోకలు ప్రభావితమై, ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఇంతకీ %జూూ-×××% స్థాయి అంటే ఏంటి అన్న ప్రశ్న తలెత్తవచ్చు. %జూూ-×××% సాంకేతికత అనేది తక్కువ దృశ్యమానత (%జఱంఱఎఱశ్రీఱ్‌ఎ%) ఉన్నప్పుడు, ముఖ్యంగా దట్టమైన పొగమంచు లేదా తీవ్ర వాతావరణ పరిస్థితుల్లో విమానాలను సురక్షితంగా ల్యాండ్ చేయడానికి, టేకాఫ్ చేయడానికి సహాయపడుతుంది.

రన్ వే అప్‌గ్రేడ్ పనులు పూర్తయితే, శీతాకాలంలో పొగమంచు కారణంగా విమానాలు ఆలస్యమవడం లేదా దారిమళ్లించడం వంటి సమస్యలు తలెత్తవు. సాధారణంగా నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యకాలంలో ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో పొగమంచు సమస్య తీవ్రంగా ఉంటుంది. కనీసం ఎదురుగా నిలుచున్న మనిషి సైతం కనిపించనంత దట్టమైన పొగమంచు సందర్భాలు అనేకం. ఈ పరిస్థితుల్లో విమానాలను టేకాఫ్ చేయాలన్నా.. ల్యాండింగ్ చేయాలన్నా సాధ్యపడదు. ఒకవేళ %జూూ-×××% స్థాయికి 'రన్‌వే'ను ఆధునీకరిస్తే.. ఎంతటి దట్టమైన పొగమంచులోనైనా విమానాలను సురక్షితంగా ల్యాండింగ్ చేయడం సాధ్యపడుతుంది. ఇందులో భాగమైన ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ విమానాల ల్యాండింగ్‌కు దోహదపడుతుంది. ఇప్పటికే ఢిల్లీ విమానాశ్రయంలో కొన్ని రన్‌వేలను ఈ స్థాయికి ఆధునీకరించినప్పటికీ.. ప్రధాన రన్‌వేను అప్‌గ్రేడ్ చేయలేదు. దీన్ని అప్‌గ్రేడ్ చేస్తే.. ఢిల్లీకి అన్ని కాలాల్లోనూ విమానాల రాకపోకలకు ఎలాంటి విఘాతం ఉండదని విమానాశ్రయ అధికారులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుతం జరుగుతున్న ఈ పనుల వల్ల విమాన షెడ్యూళ్లలో మార్పులు లేదా ఆలస్యాలు తప్పవని ఇండిగో వంటి విమానయాన సంస్థలు ప్రయాణీకులకు సూచించాయి. "ప్రయాణీకులు తమ విమాన స్థితిని ముందుగా తనిఖీ చేసి, షెడ్యూల్‌ను ధృవీకరించుకున్న తర్వాతే విమానాశ్రయానికి బయలుదేరాలి" అని ఇండిగో ఒక



ప్రకటనలో తెలిపింది. ఈ అప్‌గ్రేడ్ పనులు ఢిల్లీ విమానాశ్రయ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రయాణీకులకు సురక్షితమైన, సమర్థవంతమైన సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (%ణ×ూూ%) అధికారులు పేర్కొన్నారు. కొద్ది నెలల పాటు ప్రయాణీకులు కొంత అసౌకర్యాన్ని ఎదుర్కొనవచ్చని, విమానయాన సంస్థలు దీన్ని నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయని వారు స్పష్టం చేశారు. ప్రధాని మొరార్జీ దేశాయ్. భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక మహోన్నత వ్యక్తి మొరార్జీ దేశాయ్. ఆయన గుజరాత్‌లోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు. తన సింప్లిసిటీ, క్రమశిక్షణ, ప్రజా సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు పేరుగాంచిన దేశాయ్.. 1977 నుంచి 1979 వరకు భారత నాల్గవ ప్రధానమంత్రిగా పనిచేశారు. కాంగ్రెసేతర ప్రభుత్వానికి నాయకత్వం వహించిన మొదటి నాయకుడిగా భారత ప్రజాస్వామ్యంలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానం ఉంది.

తన సుదీర్ఘమైన, ప్రభావవంతమైన రాజకీయ జీవితంలో అనేక కీలక పదవులను నిర్వహించారు దేశాయ్. ఏప్రిల్ 10, 1995న 99 సంవత్సరాల వయసులో ముంబైలోని ఒక ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా.. ఆయన జీవితం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం%ొ% భారతదేశం, పాకిస్తాన్ దేశాల అత్యున్నత పౌర పురస్కారాలు అయిన భారతరత్న, నిషాన్-ఎ-పాకిస్తాన్ రెండింటినీ అందుకున్న ఏకైక భారతీయుడు అనే అరుదైన ఘనత దేశాయ్ కలిగి ఉన్నారు. మెరుగైన భారతదేశం-పాకిస్తాన్ సంబంధాలను పెంపొందించడానికి ఆయన చేసిన కృషిని గుర్తించి, 1990లో ఆయనకు నిషాన్-ఎ-పాకిస్తాన్ అవార్డు లభించింది. ఒక సంవత్సరం తరువాత 1991లో దేశానికి ఆయన చేసిన అసాధారణ కృషికి భారతదేశం ఆయనకు భారతరత్న అవార్డును ప్రదానం చేసింది.

రాజకీయ జీవితం..

మొరార్జీ దేశాయ్ రాజకీయ ప్రయాణం ఎంత ప్రభావశీలంగా ఉందో అంతే సంఘటనలతో కూడుకున్నది. 1952లో బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులవడం ప్రారంభించి, ఐదు దశాబ్దాల పాటు భారత పాలనలో అత్యంత కీలకమైన పదవులను ఆయన నిర్వహించారు. 1956లో భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో జాతీయ రాజకీయాల్లో ఆయన ఎదుగుదల కొనసాగింది, ఆ తర్వాత 1958లో ఆర్థిక మంత్రి పదవికి ఎదిగారు. ఆర్థిక విషయాలలో ఆయనకున్న నైపుణ్యం ఆయనకు రికార్డు స్థాయిలో 10 సార్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను తెచ్చిపెట్టింది. 1967లో దేశాయ్ ఇందిరా గాంధీ మంత్రివర్గంలో ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. అయితే, 1969లో కాంగ్రెస్ పార్టీ అంతర్గత అసమ్మతివాదులతో జతకట్టినప్పుడు, గాంధీ అధికార నాయకత్వ శైలిని ఆయన సవాలు చేశారు. 1975లో ఇందిరా గాంధీ ప్రకటించిన అత్యవసర పరిస్థితి కాలంలో దేశాయ్ రాజకీయ జీవితంలో ఒక నిర్ణయాత్మక అధ్యాయం బయటపడింది. అనేక మంది ప్రతిపక్ష నాయకుల మాదిరిగానే, ఆయనను కూడా అరెస్టు చేసి నిర్బంధించారు. నెలల తరబడి కస్టడీలో గడిపిన తర్వాత, జనవరి 1977లో, సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆయన విడుదలయ్యారు. ఎమర్జెన్సీ తర్వాత జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ నాయకుడిగా మొరార్జీ దేశాయ్ భారతదేశపు మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా ఎంపికయ్యారు.

ప్రధానమంత్రిగా దేశాయ్ తన పదవికి బలమైన క్రమశిక్షణ, నైతిక నిజాయితీని తీసుకువచ్చారు. దశాబ్దంలోపు పేదరికాన్ని నిర్మూలించి, దేశ నైతిక, ఆర్థిక వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో మద్య నిషేధాన్ని అమలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అయితే, జనతా పార్టీలోని రాజకీయ కలహాల కారణంగా 28 నెలల పాలన తర్వాత ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. మొరార్జీ దేశాయ్ తాను బోధించిన విలువలకు అనుగుణంగా జీవించారు. పార్లమెంటులో అయినా, ప్రజా జీవితంలో అయినా, రాజకీయంగా నష్టపోయినప్పటికీ, ఆయన సూత్రాలపై దృఢంగా నిలిచారు.